మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు

చింతలపూడి, న్యూస్‌టుడే: చట్టాలపై మహిళలకు అవగాహన అవసరమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ పురుషోత్తం కుమార్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చింతలపూడి మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మహిళా న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల రక్షణకు రాజ్యాంగం ప్రత్యేక చట్టాలు రూపొందించిందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు ఇవ్వడమే కాకుండా న్యాయవాదినీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సి. మధుబాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, డీఎస్పీ రవిచంద్ర, సీఐ రవీంద్రనాయక్, నగర పంచాయతీ కమిషనర్ పావని, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తం కుమార్

సబ్‌జైల్ సందర్శన.. చింతలపూడి సబ్‌జైల్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్ పురుషోత్తం కుమార్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న మౌలిక వసతులను సూపరింటెండెంట్ కృపానందను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు.

డీపీవో బాధ్యతల స్వీకరణ

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిణిగా అనురాధ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ.. . జిల్లాను ప్రగతి పథంలో నడిపిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డీపీవోను జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరఫున అధ్యక్షుడు పగడం నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు వీజీఎంవీఆర్ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి కేవీ తనూజ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.


అనురాధకు మొక్క ఇస్తున్న జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు


ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

శ్రీనివాసా.. గోవిందా..!

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలి వచ్చారు. గోవింద నామస్మరణతో శేషాచలం మారుమోగింది. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు మూడు గంటలకు పైగా సమయం పట్టింది. వృద్ధులు, దివ్యాంగులను ప్రత్యేక క్యూ ద్వారా దర్శనానికి అనుమతించారు.


నిత్యానందకరీ.. వరాభయకరి..


పెదపాడు: వట్లూరులో మానసదేవి

పెదపాడు, పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఏలూరు, వట్లూరు, రాట్నాలకుంట, ద్వారకాతిరుమల, పాలకొల్లు, భీమవరం, పెనుగొండ క్షేత్రాలు మూడో రోజు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల్లో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. పెనుగొండ వాసవీ క్షేత్రంలో అమ్మవారు లలితాదేవిగా, భీమవరంలో మావుళ్లమ్మ గాయత్రిదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు.


ద్వారకాతిరుమల: కుంకుళ్లమ్మ


పెనుగొండ: లలితాదేవిగా వాసవీమాత



గంజాయి రవాణా కట్టడికి తనిఖీలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరంగా గస్తీ నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మసీదులు, దేవాలయాలు, చర్చిల వద్ద ప్రత్యేకంగా నిఘా పెట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల్లో వాహనాలు ఆపి, చోదకులకు ఫేస్ వాష్ కార్యక్రమం నిర్వహించారు.

అటవీ భూములు మాయం



ఇది నూజివీడు మండలం సిద్ధార్థ నగర్ సమీపంలోని అటవీ భూముల్లో ఏర్పాటు చేసిన 40 అడుగుల రహదారి. ఇక్కడ 450 ఎకరాల మేర అటవీ భూములుండగా ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ద్వారా 60 ఎకరాలకు పట్టాలిచ్చారు. కేవలం సాగు చేసుకునేందుకు వీరికిచ్చిన భూములను బేరం పెట్టారు. ఎకరం రూ.10 లక్షలకు అమ్మేందుకు అడ్వాన్సులు కూడా తీసుకున్నారు. ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు కొనుగోలుదారు ఇలా అడవిలో రహదారి వేసేశారు.



ఇది చింతలపూడి మండలం కంచన్నగూడెంలో అటవీ భూముల ఆక్రమణలకు సాక్ష్యం. ఎన్నో ఏళ్ల కిందట ఈ ప్రాంతంలో అటవీ భూములకు, పట్టా భూమికి సరిహద్దు నిర్ణయించారు. కొందరు అటవీశాఖ అధికారులు గ్రామస్థుల నుంచి ముడుపులు తీసుకుని ఆ సరిహద్దును వెనక్కి మార్చారు. అక్కడ సాగు చేసుకుంటున్నందుకు నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారు. దీంతో గ్రామస్థులు అటవీ భూమి తమదే అంటూ ఇలా కంచె వేశారు.

☛ లింగపాలెం మండలం కలరాయనగూడెంలో ఇటీవల కొందరు అటవీ భూమిని ఆక్రమించి సాగు చేసేందుకు దున్నుతున్నారు. విషయం తెలిసిన సిబ్బంది ఆక్రమణలు నిలిపేయాలని చెప్పారు. దీంతో ఆవేశంతో ఊగిపోయిన వారు మరికొందరిని సమీకరించారు. సిబ్బందిపై కర్రలతో ఇష్టారాజ్యంగా దాడి చేశారు. నలుగురు సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామానికి చెందిన ఓ వైకాపా నేత దీనికి సూత్రధారి.

☛ రికార్డులను తారుమారు చేస్తూ ఆక్రమణలు ☛ ముడుపుల మత్తులో అధికారులు

ఈనాడు, ఏలూరు, న్యూస్‌టుడే - నూజివీడు పట్టణం, చింతలపూడి పట్టణం: అటవీ భూములు ఆక్రమణల చెరలో మగ్గిపోతున్నాయి. ఓ వైపు కలప తరలిస్తూనే మరో వైపు అడ్డగోలు ఆక్రమణలకు తెగబడుతున్నారు. రికార్డులు మార్చేస్తున్నారు. అడవి మధ్యలో రహదారులు ఏర్పాటు చేసేసి..నిబంధనలు తుంగలో తొక్కి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మామూళ్ల మత్తులో మిన్నకుంటున్నారు. అడపాదడపా సిబ్బంది ఆక్రమణలను అడ్డుకుంటున్నా, వారిపై కూడా దాడులకు తెగబడుతున్నారు.

అడవులు అమ్మేస్తారా.. ఏలూరు జిల్లాలో ఏడు రేంజిల పరిధిలో 3.5 లక్షల ఎకరాల్లో అడవులున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 19,344 ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నట్లు చూపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రెట్టింపు భూములు ఆక్రమణకు గురయ్యాయి. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం కింద పోడు వ్యవసాయం చేసుకునేందుకు 51,270 ఎకరాల భూమికి బీఫాం పట్టాలిచ్చారు. నిబంధనల ప్రకారం ఈ భూమిని సాగు చేసుకోవడానికి మాత్రమే వారికి హక్కు ఉంటుంది. క్రయవిక్రయాలు, రహదారుల ఏర్పాటు నిషిద్ధం. ఆ భూముల్లో చాలా వరకు అమ్మకాలు జరిగిపోయాయి. ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

అధికారిక లెక్కల ప్రకారం రేంజిల వారీగా అడవుల విస్తీర్ణం, ఆక్రమణలు (ఎకరాల్లో)

రేంజి	మొత్తం	ఆక్రమణలు
ఏలూరు	43,660	1,896
నూజివీడు	32,880	8,922
జంగారెడ్డిగూడెం	49,017	1,286
కుక్కునూరు	76,338	3,734
అమరవరం	41,999	3,506
మొత్తం	3,50,286	19,344

వందల మంది సిబ్బంది ఉన్నా.. జిల్లాలోని ఏడు రేంజిల పరిధిలో 25 సెక్షన్లు, 68 బీట్లున్నాయి. వందల మంది సిబ్బంది ఉన్నారు. అయినా ఆక్రమణలు, అమ్మకాలు, రికార్డుల మార్పు జరిగిపోతున్నాయి. క్షేత్రస్థాయిలో ఆక్రమణదారుల నుంచి సిబ్బంది భారీగా ముడుపులు వసూలు చేసి మిన్నకుండి పోతున్నారు. కొందరు మరో అడుగు ముందుకు వేసి రెవెన్యూ అధికారుల సహకారంతో రికార్డులు కూడా తారుమారు చేస్తున్నారు. అటవీ భూములకు రెవెన్యూ భూములుగా పట్టాలు సృష్టిస్తున్నారు. చింతలపూడి, టి.నరసాపురం, నూజివీడు, కుక్కునూరు మండలాల్లో ఈ వ్యవహారం జోరుగా సాగుతోంది. రెవెన్యూ అధికారులు ఎకరానికి రూ.50 వేలు తీసుకుని రికార్డులు మారుస్తున్నారు. దీనిపై కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ..అడవుల్లో ఆక్రమణల తొలగింపుపై అధికారులతో సమీక్షించి చర్యలు తీసుకుంటామన్నారు.


నూజివీడు: సిద్ధార్థ నగర్ సమీపంలో మామిడి సాగు..

టమోట..! బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.100

పెంటపాడు, న్యూస్‌టుడే: ఏ ఇంట్లోనైనా కూరలోకి టమాట లేనిదే కుదరదు. బయట రాష్ట్రాల్లో, మదనపల్లె పరిసర ప్రాంతాల్లో దిగుబడి తగ్గడంతో రెండు రోజుల్లోనే ధర రెట్టింపైంది. నెల రోజులుగా మేలు రకం కిలో రూ.60 ఉండగా నాసిరకం రూ.50 వరకు ఉండేది. ప్రస్తుతం తాడేపల్లిగూడెం బహిరంగ మార్కెట్‌లో కిలో టమాటా మేలురకం రూ.100, నాసిరకం రూ.80కు విక్రయిస్తున్నారు.

ఉత్పత్తి తగ్గడంతో.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అతి పెద్ద కూరగాయల మార్కెట్‌గా పేరు గాంచిన తాడేపల్లిగూడెం బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌కు వివిధ ప్రాంతాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతుంటాయి. ఇక్కడి నుంచే జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తుంటారు. మహారాష్ట్ర, మదనపల్లె పరిసర ప్రాంతాల నుంచి టమాట ఇక్కడ దిగుమతి అవుతోంది. ప్రస్తుతం ఉత్పత్తి తగ్గడంతో తక్కువ మొత్తంలో దిగుమతి అవుతోందని వ్యాపారులు చెబుతున్నారు. పంట చేతికొచ్చే వరకు మరో నెల రోజులు వరకు ఇదే ధర కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు.

● "రూ.500 తీసుకుని కూరగాయలు మార్కెట్‌కు వెళ్తే కనీసం మూడు, నాలుగు రకాల కూరగాయలు కొనలేకపోతున్నాం. ఇప్పటికే ఉల్లి ధర కొండెక్కి కూర్చుంది. వంట నూనె ధరలు పెరిగిపోయాయి. దీనికి తోడు టమాట ధర విపరీతంగా పెరిగిపోవడంతో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, రెండు రకాల కూరగాయలు కొని సరిపెట్టుకుంటున్నాం" అని తాడేపల్లిగూడెంకు చెందిన ప్రసన్న వాపోయారు.

250 రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం సేకరణ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 250 రైతు సేవా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం సేకరించనున్నట్లు సంయుక్త కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణపై అధికారులు, సిబ్బందికి శనివారం శిక్షణనిచ్చారు. జేసీ మాట్లాడుతూ... 76 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, 164 రైతు సేవా కేంద్రాలు, 45 జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలు, 2 రైతు ఉత్పత్తి కేంద్రాల ఆధ్వర్యంలో ధాన్యం సేకరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వర్తించే సిబ్బంది ధాన్యం తేమ శాతాన్ని లెక్కించడం, వాహనాల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు పంపడం తదితరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ధాన్యం తేమ శాతం కొలిచే యంత్రాన్ని జేసీ పరిశీలించారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి.శ్రీలక్ష్మి, జిల్లా సహకార శాఖాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జేసీ ధాత్రిరెడ్డి

వసతి గృహాన.. ఆహ్లాద అభ్యసన!

ఉమ్మడి జిల్లాకు 6 రీసోర్స్ సెంటర్లు
విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు ఏర్పాట్లు

పాలకొల్లు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో వెనుకబడిన తరగతుల(బీసీ) సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సొంత భవనాలున్న చోట డిజిటల్ రీసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేయనుంది. విద్యార్థులకు పాఠ్యాంశాలు తేలిగ్గా అర్థమయ్యేందుకు డిజిటల్ సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఉమ్మడి జిల్లాలో రీసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు అనువుగా ఉన్న వసతి గృహాల వివరాలను ఇప్పటికే ప్రభుత్వం సేకరించింది.


ఎక్కడంటే.. ఏలూరు జిల్లాలో 30, పశ్చిమలో 29 బీసీ వసతి గృహాలున్నాయి. వీటిలో సొంత భవనాలు పటిష్ఠంగా ఉన్న ఏలూరు, జంగారెడ్డిగూడెంతో పాటు నూజివీడు డివిజన్‌లో మూడుచోట్ల, పశ్చిమగోదావరి జిల్లాలోని పెనుగొండలో ఈ సెంటర్లు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పూర్తయ్యాయి. జిల్లా కేంద్రం భీమవరం వసతి గృహానికి కూడా రీసోర్స్ సెంటర్‌ను ప్రతిపాదించిన సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన భవనంలో బీసీ వసతి గృహం కొనసాగుతున్నందున మంజూరు కాలేదు. దీంతో పశ్చిమలో అనువైన సొంత భవనాలు లేక కేవలం ఒక్క పెనుగొండలోనే రీసోర్స్ సెంటర్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.


పెనుగొండ బీసీ వసతి గృహం

రూ. కోటి వెచ్చించి.. ప్రతిపాదించిన వసతి గృహాల్లో ఒక గదిని ఆహ్లాదంగా తీర్చిదిద్దుతారు. డిజిటల్ ఇంటరాక్టివ్ తెర వంటి వసతుల కోసం రూ. కోటి వరకు వెచ్చించనున్నారు. వసతి గృహం అంటే తినడానికి లేక బస చేయడానికే గాక పాఠశాల నుంచి వచ్చాక వివిధ సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పెంచుకునేలా తయారు చేయాలని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయడానికి ఈ రీసోర్స్ సెంటర్లు ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

అవసరాన్ని బట్టి ఆయా సబ్జెక్టుల్లో ప్రైవేటు బోధకులను నియమించుకోవచ్చని సూచిస్తున్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం నాటికి రీసోర్స్ సెంటర్లు పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై జిల్లా బీసీ వసతి గృహాల పర్యవేక్షణ అధికారి గణపతిరావును సంప్రదించగా ప్రీ మెట్రిక్‌లో సొంత భవనాలున్న చోట రీసోర్స్ సెంటర్లకు అనువైన వసతి గృహాలను ప్రతిపాదించామన్నారు.

'ఇ'లా ముందుకు!



☛ మళ్లీ తెరపైకి విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రాలు
☛ 14 ఏర్పాటు చేసినా ప్రారంభించని వైకాపా సర్కార్
☛ ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయంతో ఊపందుకోనున్న ప్రక్రియ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే

పెట్రోలు, డీజిల్ వినియోగం తగ్గించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులేస్తున్నాయి. బ్యాటరీ ఆధారిత (ఎలక్ట్రిక్) వాహనాలను ప్రోత్సహిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్తు ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి... ప్రారంభించకుండా వదిలేశారు. ప్రభుత్వ ఉద్యోగులు బ్యాటరీ ఆధారిత ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసేందుకు రాయితీ కల్పించినా, వారెవరూ ముందుకురాలేదు.

ప్రభుత్వ ప్రోత్సాహంతో.. ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రైవేటు విద్యుత్తు ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒక్కో కేంద్రం ఏర్పాటు ఖర్చులో 25 శాతం గరిష్ఠంగా రూ.3 లక్షల చొప్పున రాయితీ ఇవ్వనుంది. ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను నోడల్ ఏజెన్సీగా నూతన పునరుత్పాదక ఇంధన వనరుల సంస్థ(నెడ్‌క్యాప్) పర్యవేక్షించనుంది. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల స్థలాల్లో ఏర్పాటు చేసిన ఈవీ ఛార్జింగ్ స్టేషన్లలో వినియోగించిన విద్యుత్తుపై నిర్వాహకుల నుంచి యూనిట్‌కు రూపాయి చొప్పున అద్దె వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఉమ్మడి జిల్లాలో 14.. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటికే 14 చోట్ల విద్యుత్తు ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. గత ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వకపోవడంతో... అవి నామమాత్రంగా మిగిలాయి. ఏలూరు గ్రామీణ మండలం శనివారపుపేట, భీమవరంలో మాత్రమే ప్రస్తుతం పని చేస్తున్నాయి. ఈవీ ఛార్జింగ్ స్టేషన్లకు రాయితీనిస్తామని తాజాగా ప్రభుత్వం ప్రకటించడంతో మిగతా స్టేషన్లు వినియోగంలోకి రానున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ఛార్జింగ్ స్టేషన్లు ఐవోసీఎల్ ఆధ్వర్యంలోని పెట్రోలు బంకుల్లో టాటా పవర్ ఛార్జర్ ద్వారా పనిచేసేలా ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీ.. ప్రభుత్వ ఉద్యోగులు బ్యాటరీ ఆధారిత ద్విచక్ర వాహనాలు కొనేందుకు నెడ్‌క్యాప్ ద్వారా రాయితీనిచ్చే విధానాన్ని 2022లో ప్రవేశపెట్టారు. అప్పట్లో ఈ-వాహనాలు కొత్తగా రావడం, కొన్నింటిలో సాంకేతిక లోపం కారణంగా అగ్నిప్రమాదాలకు గురికావడంతో.. వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. ప్రస్తుతం సమస్యలన్నింటినీ అధిగమించడంతో బ్యాటరీ ఆధారిత వాహనాల కొనుగోళ్లు పెరుగుతోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత రెండేళ్లలో కేవలం 10 మంది ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే నెడ్‌క్యాప్ ద్వారా రాయితీతో వాహనాలు కొనుగోలు చేశారు. 'తాజాగా ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగులు బ్యాటరీ ఆధారిత వాహనాలు కొనేందుకు అనువుగా కొత్త మార్గదర్శకాలు రూపొందించే అవకాశముంది. తుది విధివిధానాలు ఖరారయ్యాక, ఉద్యోగులు రాయితీ కింద బ్యాటరీ ఆధారిత ద్విచక్ర వాహనాలు కొనేందుకు ఆసక్తి చూపొచ్చు' అని నెడ్‌క్యాప్ డెవలప్‌మెంట్ అధికారి హరీశ్ తెలిపారు.

భాషాభివృద్ధికి కళా సంస్థలు పట్టుగొమ్మలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగు భాషాభివృద్ధికి కళా సంస్థలు పట్టుగొమ్మలని కృష్ణా జిల్లా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఏలూరు సాహిత్య మండలిలో శరన్నవరాత్రుల సాహితోత్సవం నేత్రపర్వంగా సాగుతోంది. ఇందులో భాగంగా కళారత్న కె.వి. సత్యనారాయణ సాహిత్య పురస్కార ప్రదానోత్సవం శనివారం అట్టహాసంగా చేపట్టారు. మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాట్యాచార్య గండికోట రాజేశ్ బృందం ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ప్రముఖ కవులతో ఏర్పాటు చేసిన అష్టావధానం ప్రేక్షకులు, కళాభిమానులను ఆకట్టుకుంది. పద్యా కళాతపస్వి ఆచార్య డాక్టర్ ధూళిపాల మహాదేవ మణి, డాక్టర్ తాతా సందీప్‌శర్మకు పురస్కారాలు అందజేశారు. గుప్తా ఫౌండేషన్ ప్రతినిధి కె. శ్రీనివాస్, ఎం. నాగేశ్వరరావు, పి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


కవులను సన్మానిస్తున్న నిర్వాహకులు


ఎమ్మెల్యే బాలరాజుతో చర్చిస్తున్న అధికారుల బృంద సభ్యుడు డాక్టర్ గిరిబాబు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు పరిశీలన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభించేలా కృషి చేయాలని సంబంధిత అధికారుల బృందం సభ్యులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. రాష్ట్ర మానవ వనరుల మంత్రి లోకేశ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకత, స్థితిగతులపై ఏలూరు, జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రధానాచార్యులు గిరిబాబు, ప్రసాదబాబులతో కూడిన బృందం శనివారం కొయ్యలగూడెంలో పర్యటించింది. తొలుత వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. అనంతరం తహసీల్దార్ కె.చల్లన్నదొరను కలిసి కళాశాల ఏర్పాటుకు అయిదెకరాల స్థలం అవసరమని చెప్పారు. ఆ మేరకు వివరాలను సమర్పించాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బాలరాజును కలిసి తమకు అందిన ఆదేశాలను వివరించారు. కొత్తగా ఏర్పాటయ్యే కళాశాలలకు ప్రభుత్వం సుమారు రూ.30 కోట్ల వరకు మంజూరు చేస్తుందని ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గిరిబాబు తెలిపారు.

బతుకు భారమై.. కన్న కొడుకు విక్రయానికి సిద్ధం
14 లో
ఆకలితో అలమటించిన విద్యార్థులు

ఆకలితో అలమటించిన విద్యార్థులు

శ్రీకాకుళం ప్రాంగణంలో ఆలస్యంగా భోజనం ఏర్పాటు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా నూజివీడులోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం భోజనం ఆలస్యంగా ఏర్పాటు చేయడంతో ఆకలితో అలమటించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భోజనం పెట్టాల్సి ఉండగా.. 1:20 వరకు ఏర్పాటు చేయలేదు. దీంతో కొంతమంది విద్యార్థులు ఆకలితో ఉండలేక బయటి నుంచి తెప్పించుకొని తిన్నారు. ప్రభుత్వం మెస్ ఛార్జీలు చెల్లించలేదని, దీంతో భోజనం ఏర్పాటు చేయడంలో మెస్ నిర్వాహకులు ఆలస్యం చేసినట్లు తెలిసింది. ఈ విషయమై శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ ప్రాంగణ డైరెక్టర్ ఎస్. సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. శనివారం విద్యార్థులకు భోజనాలు పెట్టడంలో ఆలస్యమైన మాట వాస్తవమేనని, వెంటనే శ్రీకాకుళం డైరెక్టర్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. మెస్ నిర్వాహకులతో చర్చలు జరిపి భోజనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.


నిరీక్షిస్తున్న విద్యార్థులు

కేంద్ర బృందం పర్యటన

పెదవేగి, న్యూస్‌టుడే: అంకన్నగూడెం, నడిపల్లి పంచాయతీల్లో కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం అధికారులు సూర్యచంద్ర, ఆశోక్ శనివారం పర్యటించారు. ఆయా గ్రామ సచివాలయాల సిబ్బందితో సమీక్షించారు. ఉపాధిహామీ పథకం, గృహనిర్మాణ సంస్థ, వెలుగు భూముల సర్వే దస్త్రాలు పరిశీలించారు. నడిపల్లిలో ఉపాధి హామీ పథకం పనులపై దస్త్రాలు సరిగా నిర్వహించని క్షేత్ర సహాయకుడు మద్దాల ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కార్యాలయానికి దస్త్రాలు తేవాలని వారు ఆదేశించారు. ఎంపీడీవో వి.శ్రీనివాస్, పల్లి సర్పంచి మేకా అప్పయ్యమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న బృంద సభ్యులు

ఆర్జిత సెలవుల మంజూరుకు వినతి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు ఇవ్వాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రామారావు, బి. రెడ్డిదొర విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 6 రోజులు మాత్రమే ఆర్జిత సెలవులు ఇస్తున్నారని, వాటిని 30కి పెంచాలని కోరారు. సెలవు రోజుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థుల వివరాలు సైతం నమోదు చేయిస్తున్నారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థుల ఉన్నతికి క్రీడలు దోహదం

పెదవేగి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉన్నతికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక గురుకుల బాలుర పాఠశాల క్రీడా మైదానంలో అండర్-19 విభాగం రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.జయరాజు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల నుంచి 144 మంది హాజరయ్యారన్నారు. క్రీడాకారులు గెలిచేందుకు ఆడతారని, ఓడిన వారు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, పీఈటీ గురుమూర్తి, వివిధ జిల్లాల పీడీలు, పీఈటీ, క్రీడాకారులు పాల్గొన్నారు.


పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

ఉపాధ్యాయుడి ప్రతిభ


రామారావు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) స్వర్ణోత్సవాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎన్టీఆర్ పురపాలక క్రీడా మైదానంలో శనివారం రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడు గొల్లపల్లి రామారావు సత్తా చాటారు. కైకరానికి చెందిన రామారావు 45+ విభాగంలో 400 మీటర్ల నడక పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆయన్ను యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.


ఎల్ఓసీని ఇస్తున్న ఎంపీ మహేశ్ కుమార్

కిడ్నీ బాధితుడికి రూ.12 లక్షల ఆర్థికసాయం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కామవరపుకోట మండలం సూర్యనారాయణకు శస్త్రచికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ఎంపీ మహేశ్‌కుమార్ రూ.12 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం బాధిత కుటుంబ సభ్యులకి ఎల్ఓసీని అందజేశారు.

రేపు ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఏఎస్ఆర్ మైదానంలో ఈ నెల 7న జిల్లా సీనియర్ పురుష ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్‌కుమార్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 8 నుంచి 11 వరకు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (02733), సౌభాగ్య థియేటర్ దగ్గర, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1వ ఋణగ్రహీత : శ్రీ తానేటి అనిల్ కుమార్, తండ్రి : అబ్రహం, జలవారిగూడెం గ్రామం, అంకలంపాడు పోస్ట్, కామవరపుకోట మండలం, ఏలూరు జిల్లా. 2వ ఋణగ్రహీత : శ్రీ తానేటి అబ్రహం, తండ్రి : టి.యోహాన్, జలవారిగూడెం గ్రామం, అంకలంపాడు పోస్ట్, కామవరపుకోట మండలం, ఏలూరు జిల్లా. (హౌసింగ్ లోన్ ఖాతా నెం.33683055163 సురక్ష లోన్ ఖాతా నెం.33680306097 & హోమ్ టాప్-అప్ ఖాతా నెం. 38107580998)

బకాయి మొత్తం : తేది.30.11.2024 నాటికి రూ. 20,95,485.00 (అక్షరాల ఇరవై లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)+ ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి.

స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, జంగారెడ్డిగూడెం మండలం & గ్రామం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ సమీపంలో, ఆర్.యస్.నెం.459/1 & 2 లో డోర్ నెం.9-1-179/34తో 1995.3 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో 47.5 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో "వినాయక రెసిడెన్సీ అపార్ట్‌మెంట్"లో 1050 చదరపు అడుగుల (కామన్ ఏరియాతో సహా) రెండవ అంతస్తులో ఉన్న ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాటు నెం.214 యావదాస్తి శ్రీ తానేటి అనిల్‌కుమార్, తండ్రి : టి.అబ్రహం గారికి చెందినది. (రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు నెం.856/2014, తేది.26.02.2014 ప్రకారం) అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: సోమేశ్వరరావు గారి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: అల్ల ఇందిర గారి స్థలం. ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.17,00,000/- ధరావత్తు : రూ.1,70,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 07.11.2024, సమయం : మ॥ 12.00 నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.15.10.2024 నుండి ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :
అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారు వారు నిర్ధారణ చేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్ము అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించెదరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డు ధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకం ధరలో 25%ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ 15వ దినము లోపు చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరు ద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించిన విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
అమ్మకము బ్యాంకు సూచించిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది మరియు ఎలాంటి కారణములు చూపకుండా ఏ ఒక్క ఆఫరు అయినా / అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా రద్దుచేయుటకు బ్యాంక్ వారికి హక్కు కలదు.
తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా M/s PSB Alliance వారి వెబ్ పోర్టల్ https://ebkray.in/eauction-psb/bidder-registration ఫోన్ నెం.8291220220 నందు సంప్రదించవచ్చును మరియు ఈ ఆస్తికి చెందిన విచారణ కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, అధీకృత అధికారి, శ్రీ ఎ.రాజేష్, సెల్ నెం. : 89776 41028, ఇ-మెయిల్ ఐడి: sbi.02733@sbi.co.in మరియు బ్యాంక్ ఆమోదం పొందిన రిజల్యూషన్ ఏజెన్సీ : మెస్సర్స్ శివ సొల్యూషన్స్, ఫోన్ : 83415 66298, 8885438879 వారిని ఆఫీసు పనిదినములలో సంప్రదించవచ్చును.
ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషం ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది : 05.10.2024, ప్రదేశం : జంగారెడ్డిగూడెం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
డి.నెం.9-35, కావూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 9831200669, E Mail: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ -వేలం తేది మరియు సమయం : 23-10-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ : 22-10-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 50,000/-

ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, (అకౌంట్ నెం.4242008700001107 & 424200IL00000036) ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్: శ్రీమతి దాకరపు పార్వతి, హామీదారు: శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాకరపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ నలకుర్తి ఇమ్మాన్యుయేలు బాబు, శ్రీ ఇవటూరి జయరామ్, శ్రీ మల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం & 398/1, ఐడిఎ, రోడ్డు నెం.10, కొండపల్లి, విజయవాడ - 521228. బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, శ్రీనగర్ కాలనీ-424200, విజయవాడ. డిమాండ్ నోటీసు తేది.29-09-2021, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది.30.06.2024 నాటికి బకాయి రూ.1,74,57,766.51 పై. (అక్షరాల ఒక కోటి డెబ్బై నాలుగు లక్షల యాభై ఏడు వేల ఏడు వందల అరవై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) + తేది.01-07-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేదీ : 07-12-2021, భౌతిక స్వాధీనతా తేదీ : 23.05.2023 వ.నెం.1 ఆస్తి కొరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
1) శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్తి (డాక్యుమెంట్ నెం.8692/2014, తేది:21.11.2014): ఐటమ్ నెం.1: ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్డు, రెవెన్యూ వార్డు నెం.25, సమీప డి.నెం.25-117, కొత్త డి.నెం.25-229/1, ఆర్‌యస్ నెం.450/1, ప్రస్తుత సబ్ డివిజన్ ఆర్‌యస్ నెం.450/6లోని మొత్తం 3767.80 చ॥గ॥ల విస్తీర్ణంలో 52.95 చ॥గ॥లు సమానమైన 44.22 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటాతో గల ఆస్తి. హద్దులు: తూర్పు: శ్రీ మాదినేని నరసింహారావు గారు అమ్మిన ఆస్తి, దక్షిణం: 30.00 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు కొంతమేర మరియు ఇంతియాజ్ బేగం గారి ఆస్తి కొంతమేర, పడమర: ఎన్.ఎస్.పికి చెందిన ఆస్తి, ఉత్తరం: శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్తి. ఐటమ్ నెం.2: ఐటమ్ నెం.1లో తెలిపిన విధంగా 3767.80 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన గంధర్వ అపార్ట్‌మెంట్స్, బి-బ్లాకు, మూడవ అంతస్తు నందు 1025 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల కామన్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ నందు పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.409 అన్ని ఈజీమెంట్రీ హక్కులతో కలదు. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.8692/2014, తేది:21-11-2014 ప్రకారం). హద్దులు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.410, ఉత్తరం: శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్తి. Latitude and Longitude:16.789356,80.851826	రూ. 21.00 లక్షలు	రూ. 2.10 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అత్యధిక బిడ్డరునకు ఆస్తి అమ్మకం గురించి అధీకృత అధికారి వారు నిర్ధారణచేయుదురు. విజేత అయిన బిడ్డరు యొక్క ధరావత్తు (ఇఎమ్‌డి) సొమ్మును అమ్మకం విలువలో భాగంగా ఉంచెదరు. విజేత కాని బిడ్డరు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించదెరు. సదరు ధరావత్తు పై ఏ విధమైన వడ్డీ చెల్లించబడదు. అధీకృత అధికారిచే బిడ్డుధర అంగీకరించబడిన 24 గంటల లోపుగా ముందుగా చెల్లించిన బయానా సర్దుబాటుతో విజయము పొందిన బిడ్డరు అమ్మకపు ధరలో 25% ను వెంటనే జమ చేయవలెను. మరియు మిగిలిన 75% అమ్మకము ధరను అమ్మకపు తేదీ నుండి 15వ దినమున లేక ముందుగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు వ్రాతపూర్వకముగా విస్తరించబడిన అట్టి కాలములోపుగా చెల్లించవలెను. విజయము పొందిన బిడ్డరు చెల్లింపులో విఫలమైనచో ఆఫరుద్వారా ఇంతకు ముందుగా ధరావత్తు చేసిన మొత్తము స్వాధీనము చేసుకొనబడును మరియు ఆస్తి తిరిగి వేలము వేయబడును ఆస్తి/మొత్తమునకు సంబంధించి విఫలుడైన ఋణగ్రహీతకు ఎట్టి క్లెయిము/హక్కు ఉండబోదు.
5. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.23.10.2024న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
6. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 04-10-2024
ప్రదేశం : విజయవాడ
SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

EENADU e Classifieds

AGRI BUSINESS

ఈస్ట్ వెస్ట్ గోదావరి వాళ్లకు మీ ఇల్లు, పొలాలు & చేపల చెరువుల వాటర్‌లో హార్డనెస్ & స్కాలింగ్ (సుద్ద) పోగొట్టి వాటర్ సాఫ్ట్‌గా చేయుటకు సాఫ్ట్‌నర్స్ అమ్మబడును. ✆ 8978045736.

నరసాపురం దగ్గర్లో 18 ఎకరాల రొయ్యల చెరువు కరెంటు, పైపులైన్ సౌకర్యాలతో లీజుకు ఇవ్వబడును. Cont: 96520 55168

POULTRY

బ్రాయిలర్ షెడ్ల, బ్రాయిలర్ కోళ్ళ యూనిట్ 20,000 (ఇరవైవేలు) కెపాసిటీ అన్నిసౌకర్యాలతో లీజుకు కలదు. లీలనగర్ గ్రామం (నూజివీడు-తిరువూరు మెయిన్ రోడ్). ✆ 92476 76692.

AQUA

కాకినాడ జిల్లా, కిర్లంపూడి మండలంలో 10 ఎకరముల చేపల/ రొయ్యల చెరువు లీజుకు కలదు. 3 Phase 24 Hours విద్యుత్ అందుబాటులో కలదు. సంప్రదించవలసిన సెల్ నెంబరు: 90591 69999.

ఆక్వా రైతులకు ఉచితం
రొయ్యలు, చేపల పెంపకంలో నష్టాల నుంచి బయటపడి అధిక లాభాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఆక్వా సాగులో వినూత్న పద్ధతులు, మెలకువలు కోసం నిపుణులైన శాస్త్రవేత్తలను సంప్రదించండి. ✆70137 17396

BUSINESS SERVICES

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ చేయబడును. ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్ పెట్టబడును. ✆ 94940 02285, 99516 07504.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ కంట్రోల్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥లు గ్యారంటీతో ★ వాసనలేని ★మరకలు పడని బేయర్ కెమికల్స్‌తో★ చెదలు, బొద్దింకలు నివారణ. ✆ 94940 02285, 99516 07504.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PEOPLE CARE

విష్ణుప్రియ హోమ్‌కేర్ సర్వీస్ - రిలయన్స్ బంక వెనుక భీమవరం. పెద్ద వయస్సు వారికి, బెడ్ మీద ఉన్న పేషెంట్లకు సేవాభావంతో పనిచేయుటకు, బేబీ కేర్, వంటపని నమ్మకం కలిగిన వర్కర్స్ పంపగలము. ✆ 77939 85552, 95730 63504.

మాతృశ్రీ హోమ్‌కేర్ సర్వీస్. మంచంపై ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటి/ వంటపని చేయుటకు అనుభవంగల ఆయాలు, అటెండర్స్ నర్సులు 24 గం॥ మీ ఇంటికి పంపగలము. ✆ 99895 58736, 83176 01335.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

ఏలూరు మినీబైపాస్ K.K. రాజు గ్రీన్‌సిటీలో గ్రీన్‌స్పేస్ అపార్ట్‌మెంట్ నందు తూ॥ఫే॥ గల 2BHK లగ్జరీ ఫ్లాట్స్ (1461 SFT, 1323 SFT) అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. కబోర్డ్స్, హోమ్ ఆటోమిషన్. ✆ 95252 83848.

ఏలూరు తంగెళ్ళమూడి, మావయ్యగారితోట సూర్య కళ్యాణ మండపం ప్రక్కన పార్వతి ప్యారడైజ్ నందు 1200 Sft 2 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 94401 88188, 95539 66666.

భీమవరం పట్టణం, సెయింట్ మేరీస్ స్కూల్ ప్రక్కన, STR ప్లాజా 3rd Floorలో 1500 Sft. East Facing 3 BHK Flat అమ్మకమునకు కలదు. Cont: 94 94 95 56 78.

కొత్తగా నిర్మాణం ప్రారంభం అవ్వబోతున్న మా అపార్ట్మెంట్స్ 1 BHK & 2 BHK (18L - 42L) & Ind. హౌసెస్ (45L-55L), (1000-1100 Sft.) సేల్ రాజమండ్రి సిటీ, అమలాపురం టౌన్, భీమవరం టౌన్, తణుకు టౌన్ ఏరియాస్. రాగాస్ బిల్డర్స్, Rjy. ✆ 95733 53388, 93462 36485.

తణుకు, సజ్జాపురం, వానపల్లి వారి వీధిలో స్వాతి రెసిడెన్సీనందు 1st ఫ్లోర్‌లో సుమారు 900 sft గల 2 BHK, W/F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ఆసక్తి ఉన్నవారు సంప్ర: ✆ 98486 16010.

భీమవరం మునిసిపల్ ఏరియా, నరసయ్య అగ్రహారం, FCI Colony, BJP ఆఫీసు దగ్గరలో శ్రీసాయి నిలయము నందు 2వ అంతస్తులో ఫ్లాట్ నెం. సి-1 బ్యాంకువారిద్వారా అమ్మకమునకు కలదు. ✆ 82977 37335, 79939 38453, 99598 31538.

HOUSE FOR SALE

ఏలూరు టీడీ కాలనీ క్రాంతినగర్‌లో ఉ॥ఫే॥లో 150 చదరపు గజాల్లో గల న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్‌లు రెండు అమ్మకమునకు కలవు. ✆ 90630 30268.

ఏలూరు చాణిక్యపురి కాలనీ 2 రోడ్‌లో 350 గ॥ల్లో G+1 బిల్డింగ్ పడమర ఫేసింగ్ (సెమీ ఓల్డ్‌ది) అమ్మకమునకు కలదు. ✆ 91824 60004, 63028 19976.

తణుకు - చివటం రోడ్ టీచర్స్ కాలనీ రామాలయం వద్ద దక్షిణం ఫేస్ 2 అంతస్తుల బిల్డింగ్ 270 చ.గ. (57x43) అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. ఫోన్: 83330 32544.

ఏలూరు శనివారపుపేట దగ్గరలో మెయిన్‌రోడ్డుకి అతి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్ / వెస్ట్ ఫేసింగ్‌తో అమ్మకం. ✆ 9948847689, 9553511126.

రాజమండ్రిలో RUDA Layoutలో 150 చ॥గ॥, 2 BHK ఇల్లు కేవలం 33 లక్షలు ★ ★ ★కొవ్వూరు ఊరిలో Ruda Layoutలో గజం 9999/-, 90% బ్యాంకు లోన్ సదుపాయం కలదు. ✆ 94913 17063.

LAND FOR SALE

PLOT FOR SALE 359 Sq.Yds Plot at SEETHAMMADHARA, VISAKHAPATNAM **LAND FOR SALE** 75 ACRES AQUA CULTURE LAND for sale at ICHAPURAM ✆9937302345

కోకో, కొబ్బరి, వరి, పామాయిలు తోటలు మరియు ఇండస్ట్రీయల్‌కు ఉపయోగపడే ల్యాండ్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర: ✆ 62810 03074.

తూ॥గో॥జిల్లా నల్లజర్ల మం॥ పోతవరం గ్రామంలో 4 ఎ॥ 80 సెం॥ లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం॥ పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ॥ 09 సెం॥ కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

పశ్చిమగోదావరి జిల్లాలో ఆరవల్లిలో రెండు ఎకరాల 20 సెంట్లు వరి పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 94915 23155, 97042 01159.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కొబ్బరి, కోకో మరియు పామాయిల్ తోటలు అమ్మకమునకు కలవు. సంప్ర॥ 95159 24369, 97042 01159.

PLOT FOR SALE

Eluru, Vidya Nagar, Shanivarapupet, Plot No.13, 211 Sq.Yds Plot For Sale. North Facing. Contact: 9848109049

Jangareddy Gudem Town 3200 Square Yards for Sale/ Development. Contact: 7337335254.

Building available for sale in Nuzvid suitable for School or Hospital in 1 Acre Land. Contact: 7337335254.

3000 sq.Yds Plots for Sale at Thangellamudi Village, Eluru (M), Eluru Dt., Contact: 7337335254.

ఏలూరు కొత్తూరు రోడ్ సుబ్రహ్మణ్య కాలనీలో సన్‌సిటీ- 1 దగ్గర తూ.ఫే. 800 చ.గ.ల స్థలం అమ్మబడును. ✆ 98486 22992.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో ఈస్ట్‌ఫేస్ 158 గ॥లు, సౌత్‌ఫేసింగ్ 7.5 గ॥లు మొత్తం 165.5 గ॥లు స్థలం అమ్మకము. ✆ 63093 70495, 77939 74822.

తణుకు, సజ్జాపురం, ఎవ్వళ్ళమ్మ గుడి దగ్గర 48 గజాల వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మబడును. మరిన్ని వివరాలకు: ✆ 81215 57299.

దసరా ఆఫర్ - 16 గ్ర॥ గోల్డ్ ఫ్రీ. కంచికచర్ల దగ్గర, ఇళ్ళ ప్రక్కన ORRకు 200 మీ॥, Hyd హైవే 4KM, అమరావతికి 15KM, CRDA వెంచర్, బ్యాంకు లోన్, స్పాట్ రి॥ ✆88018 03689.

ప.గో. జిల్లా ఏలూరు మండలం వెంకటాపురం పంచాయతీలో రెండు 250 గజాల స్థలాలు E/F అమ్మకమునకు కలవు. నో బ్రోకర్స్ ప్లీజ్. ✆ 9515666111.

ఏలూరు- తంగెళ్ళమూడి- లక్ష్మినగర్‌లో JMJ స్కూల్ వెనుక 150 గ॥లు తూర్పుఫేస్, తూర్పు, దక్షిణం రోడ్‌గల స్థలం అమ్మకము. ✆ 98664 27534.

పగోజి తణుకు సజ్జాపురంలో గ్రూప్ హౌస్‌లకి అనువైన 292 గజాల ఇళ్ళ స్థలం రైల్వే స్టేషన్ రోడ్డుకి దగ్గరలో అమ్మకం డైరెక్ట్ ఓనర్ 8121460643, whatsapp 8333839898

భీమవరం నుండి పాలకొల్లు హైవే రోడ్డు ప్రక్కన, లంకలకోడేరు గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల ఎదురుగా గల వెంచర్లో ప్లాట్ అమ్మకానికి కలదు. Ph: 9000966096

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ॥గ॥, 500 చ॥గ॥ స్థలాలు అమ్మబడును. వివరాలకు ✆ 92472 27391. సంప్రదించండి.

197 yd వెస్ట్, సౌత్ కార్నర్ స్థలం అమ్మకం, P.No. 520 App-mills ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ కొలమూరు గ్రామం రాజమండ్రి. Ph: 9849201511.

కొనబడును: విజయవాడ బందరు రోడ్డులో & కానూరు నుండి ఉయ్యూరు వరకూ అన్ని Layout, Non లేఅవుట్ ప్లాట్స్ అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 98484 32502.

ఏలూరు, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కమర్షియల్ స్థలం 2,400 గ॥ & NH ఫేసింగ్ దుగ్గిరాల గ్రామం దగ్గర 2.50 ఎకరాలు & కేసరపల్లి IT పార్కు దగ్గర 225/250 & 1500గ॥ లు అమ్మకం. ✆ 86397 97570.

ఏలూరు కోడేరు రోడ్డులో ఇళ్ళ మధ్యలోనున్న 261 చ॥గ॥ స్థలం చ॥గ॥ 7200 అమ్మబడును. ఇన్వెస్ట్‌మెంట్‌కి బాగుంటుంది. గవర్నమెంట్ రేటు 12,000/-. సంప్ర॥ 94946 20620.

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరుజిల్లా ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గుడి నుండి 1Km. 2 ఎ- 25 సెంట్లు కమర్షియల్ Land for Sale. ✆ 83338 06524, 95336 64222.

WANTED

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

LEASE/ SALE

ముదినేపల్లి మం॥ సింగరాయపాలెంలో బావాజీమఠం గుడి ఎదురుగా 200 చ॥గ॥ల్లో అన్ని సౌ॥తో నిర్మించిన కమర్షియల్ బిల్డింగ్. సేల్/ లీజుకు కలదు. సంప్ర ✆ 98662 82619

హైదరాబాద్ ఇబ్రహీంపట్నంలో చేపల చెరువుకు అనువైన మంచినీటి వసతి గల 25 ఎ॥ భూమి లీజు/ అమ్మబడును. Ph: 9037774333

TO LET

3 BHK for Rent, 1790 Sft, Floor 3, GRK Vinay Classic Opp: SRKR Eng. College, Bhimavaram. ✆ 80191 60060.

ఏలూరు R.R. పేట ముఱుకుట్ల వారి వీధిలో రమేష్ హాస్పిటల్ ఎదురుగా శ్రీసాయి బాలాజీ ఎన్‌క్లేవ్ నందు 2BHK ఫ్లాట్ (నెం: 207) అద్దెకు కలదు. వాట్సప్ కాల్/మెసేజ్ ✆ +91 94408 87887.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం — EENADU THE WAY CLASSIFIEDS

అద్దె కొరకు
భీమవరం, భీమేశ్వర స్వామి గుడి ఎదురుగా, SBI ప్రక్కన SLV శ్యామ్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ లో ఫర్నిష్డ్, కార్ పార్కింగ్ & జనరేటర్ సదుపాయాలతో 104, 201 (2 BHK) ఫ్లాట్స్ అద్దెకు కలవు ✆ 91005 13777 97052 09209

COMMERCIAL

Commercial Hospital building for rent near old bus stand Eluru. Ph: 9848112379, 8106799778

అద్దెకు హాస్టల్ భవనము కావలెను
భీమవరం పరిసర ప్రాంతాలలో సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయు కార్మికులకు వసతి నివాసం కొరకు 100 పడకలు కలిగిన హాస్టల్ / వసతి భవనం అద్దెకు కావలెను, ఆసక్తి కలిగిన వారు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు. Contact No.: 98485 44344 98485 41117

JOBS

Wanted Specialist Doctors work with Hospital Management, Physician, Laproscopic Surgeon, Lady Gynocologist (DGO). Cont: 94410 62166.

WANTED SAFETY Engineer and Civil Engineer, 2 years experience, Location: Rajahmundry. Cont: 73311 17337.

Required Position: Incharge for ETP Technology Food Processing Industry. Location: Agiripalli Salary will be the Best in Industry. Contact No. 98858 44786, 88975 55922.

ఏలూరులో యాడ్స్ సంస్థకు పనిచేయుటకు వర్క్స్ సూపర్‌వైజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు డ్రైవర్లు (బొలేరో) కావలెను. సంప్ర॥ ✆ 99634 71011, 99634 71015.

ఏలూరులో MNC కంపెనీలో వర్క్‌చేయుటకు M/F ఎంప్లాయిస్ కావలెను. Q: డిగ్రీ, 25Y-35Y, బైక్‌మస్ట్ ఆకర్షణీయమైన జీతం. అనుభవజ్ఞులైనవారు వెంటనే సంప్రదించండి. సెల్: ✆ 98669 34448.

పెదవేగి మండలం కొప్పుల వారి గూడెంలో శ్రీ విజయసూర్య పాలిమర్స్ నందు జాబ్ చేయుటకు MPC, BiPC, B.Tech, Tally గల వారు కావలెను. సంప్ర: 94406 64448, 88855 20777.

ఏలూరు నగరంలో ప్రముఖ HP పెట్రోల్ బంక్‌లో పార్ట్/ఫుల్ టైమ్ వర్క్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ✆ 93921 80560

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

అర్జెంటుగా కావలెను. ఏలూరులోని ప్రముఖ ఆక్వా ల్యాబ్‌లో పనిచేయుటకు టెక్నీషియన్స్- 5, B.Sc., (BZC) 2/3 Y. Exp. మరియు సీనియర్ అకౌంటెంట్స్- 2, 4/5 Y. Exp. వారు కావలెను. కాంటాక్ట్: 80744 65098.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28399, 96406 48899.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్స్ మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+ వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ప్రముఖ ఆయిల్ కంపెనీ నందు పని చేయుటకు బాయిలర్ ఫస్ట్ క్లాస్ ఆపరేటర్స్ -3 మరియు బాయిలర్ అసిస్టెంట్లు -3 అభ్యర్థులు కావలెను. ✆ 89193 91117, 93905 00363.

పని మనిషి లేదా ఆయా (స్త్రీ) కావలెను. భీమవరంలో కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలికి సేవచేయుటకు. ఉచిత భోజనం+వసతి. ✆ 99481 61684.

నిడదవోలు శంకరాపురం హృదయాలయం ఆశ్రమ ప్రత్యేక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు జీతంకు రెసిడెన్షియల్‌గా పనిచేయుటకు వంటవాళ్ళు , వార్డెన్, ఆయాలు, డ్రైవర్, స్వీపర్ కావలెను. సం: 94933 08199, 94409 42148.

సుబ్బయ్య హోంకేర్ సర్వీస్ Hyd లో శ్రీమంతుల ఇండ్లలో ముసలి వారికి సేవచేయుటకు, ఇంటి/వంటపని, పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం 16-18 వేలు. ✆ 9059654333, 9059754333.

చెన్నైనందు పనిచేయుటకు బిర్యానీ మాస్టర్ కావలెను. Hyd & ఆంధ్రా స్టైల్ బిర్యానీ, వెజ్ & నాన్‌వెజ్ కర్రీస్, చైనీస్ ఐటమ్స్, తందూరి, గ్రిల్ మంచి జీతం + భోజనం + వసతి ✆ 99599 74714.

అన్నవరంలో మా హోటల్‌నందు పనిచేయుటకు వంట మాస్టర్స్ కావలెను. (టీ, టిఫిన్స్, Veg మీల్స్ చేయుటకు). Cont: 81211 12239, 78930 55772.

నూతనముగా ప్రారంభించబడుతున్న SMC హాస్పటల్ కొరకు అర్హత మరియు అనుభవం కలిగిన MBBS డాక్టర్, స్టాఫ్ నర్స్ ANM, ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్, ట్యాలీ అనుభవంతో అకౌంటెంట్, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను. వసతి సదుపాయం కలదు. ఇంటర్వ్యూ 16-10-24 బుధవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు. SMC హాస్పటల్, పెదవేగి (V) & మండలం, ఏలూరు జిల్లా. ✆ 96181 16232.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

AP Fiber Net 190, కేబుల్ TV + Internet + టెలిఫోన్ 350/-. ఏలూరు టెక్నీషియన్లు, హెల్పర్లు, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. M/F, P/F. సంప్ర: ✆ 95500 31858.

సైట్ ఇంజనీర్లు కావలెను. అర్హత సివిల్ B.Tech కలిగి 2-3 సం॥లు వాటర్ సప్లై వర్క్స్ నందు అనుభవం కల్గి ఏలూరు, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాలో పనిచేయుటకు కావలెను. పూర్తి బయోడేను bramanjicontractor@gmail.com కు పంపగలరు. ✆ 7995557831.

Hyd లో పనిచేయుటకు వెజ్/ నాన్‌వెజ్ మాస్టర్లు (జీ: 25 వేలు) కటింగ్ మాస్టర్ (జీ: 15 వేలు) హెల్పర్లు భార్యాభర్తలు (జీ: 23 వేలు) కావలెను. ఫ్రీ రూం, భోజనం. మైథిలీ క్యాటరింగ్. 9493931224, 7386951320.

జంగారెడ్డిగూడెం, శెట్టి జ్యూయలర్స్‌లో సేల్స్ (M/F) వ॥ 18-25 సం॥లోపు అ॥ 10th, ఇంటర్, జీతం 15,000/- పెంచబడును. ఆఫీస్ బాయ్ - జీతం 10,000. ✆ 08821 - 224217.

హైదరాబాదులో ఇంట్లో వంటపని చేయుటకు వంట మనిషి కావలెను. మంచి జీతం+అకామిడేషన్+ భోజనం కలదు. సంప్ర: 9100954953.

WANTED
▸ Project Manager
▸ Civil Engineer
▸ Civil Supervisor
B.E/ B.Tech/ Diploma With Relevant Exp in Railway Projects
Koneru Constructions Pvt.Ltd. Patamata,Vijayawada-8
Cell/Whatsapp: 93900 40925
koneruconstructionspvtltd@gmail.com

TOURS AND TRAVELS

చలసాని ట్రావెల్స్ (కాళేశ్వరి) ఏలూరు నుండి బెంగుళూరు, బెంగుళూరు నుండి ఏలూరు ప్రతి రోజు Ac స్లీపర్ బస్సులు మరియు పార్సిల్ సౌకర్యం కలదు. మినీ బైపాస్, ఏలూరు. ✆ 93946 76769.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.35 పై॥ తణుకు ఆఫీసు: 08819-224254

ఈనాడు ప్రతిభ

pratibha.eenadu.net/eenadupratibha.net

ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ప్రిపరేషన్ టెక్నిక్

పరీక్షలకు సంబంధించిన ఒత్తిడిని ఎప్పుడూ పెట్టుకోవద్దు. ఒక క్రమంలో చదువుతూ ఉంటే సిలబస్ అదే పూర్తవుతుంది. ఒత్తిడికి గురైనప్పుడు నచ్చిన పద్ధతుల్లో రిలాక్స్ కావడానికి ప్రయత్నించాలి.

డీఎస్సీ-2024 విద్యా దృక్పథాలు

కరెంట్ అఫైర్స్



■ సీనియర్ ఐఏఎస్ అధికారిణి సుజాతా సౌనిక్ ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు? (ఈ రాష్ట్ర చరిత్రలో ఈ అత్యున్నత పదవిని చేపట్టిన మొదటి మహిళగా ఈమె రికార్డు సృష్టించారు.) **జ:** మహారాష్ట్ర

■ భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ – 2024 విజేతగా నిలిచింది. టీమిండియా టీ20 ప్రపంచకప్ విజేతగా నిలవడం ఇది ఎన్నోసారి? (బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరిగిన ఫైనల్లో టీమిండియా 7 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి విజేతగా నిలిచింది. విరాట్ కోహ్లీకి 'ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్ మ్యాచ్', బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' పురస్కారాలు లభించాయి.) **జ:** రెండోసారి

మాదిరి ప్రశ్నలు

■ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) నూతన ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? **జ:** రవి అగర్వాల్

■ భారత్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఏటా ఏ రోజున నిర్వహిస్తారు? (ప్రముఖ వైద్యుడు, పశ్చిమ బెంగాల్ రెండో సీఎం డాక్టర్ బీసీ రాయ్ జయంతి, వర్ధంతి అయిన ఈ రోజును ఏటా జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు) **జ:** జులై 1

■ టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియాకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎంత మొత్తం నజరానాగా ప్రకటించింది? **జ:** రూ.125 కోట్లు

మరింత సమాచారం

TENTH English

He is hard working

Unit-I: A Letter to God

Passage questions (5 x 2 = 10 marks)

Questions (1-5): Read the following passage.

But in the hearts of all who lived in that solitary house .... still troubled, went to town. (Refer to text book page No: 5 (A Letter to God)).

Now, answer the following questions.

1) What was the single hope of Lencho's family?

A: Lencho's family only hope was to get help from God.

2) What did Lencho write in his letter to God?

A: Lencho wrote God to send him a hundred pesos in order to sow his field again and to live until the crop comes.

3) What does the phrase "an ox of a man" mean? ( )

A) He is an ox B) He is like an animal

C) He is hard working **Ans:** C

4) What made Lencho to write a letter to God for help? ( )

A) his faith in God B) his family C) hail storm **Ans:** A

5) Find out the true statement according to the passage. ( )

A) There were many houses along with Lencho's houses in the valley.

B) The hail storm destroyed Lencho's corn field.

C) Lencho went to town to give the letter to God. **Ans:** B

Some more Imp questions

Questions (6-10): 5 x 2 = 10 M **Read the following stanza carefully.**

Some say the world .... And would suffice. **(Fire and Ice)**

for answers

\- **C. Madhu Babu**

SUBSCRIBE CHANNEL

కటిక చీకటిలో రంగు రంగుల కాంతులు!


అనంత శక్తివనరు అయిన సూర్యుడి నుంచి కిరణాల రూపంలో విడుదలయ్యే శక్తిలో కొంత మాత్రమే భూమికి చేరుతుంది. అదే సౌర పుటం. గ్రహించిన శక్తిలో నుంచి కొంత భాగాన్ని తిరిగి వాతావరణంలోకి భూమి విడుదల చేస్తుంది. అందుకే సూర్యకిరణాలు మొదట భూమిని, ఆ తర్వాత భూమిపై వాతావరణాన్ని వేడెక్కిస్తాయి. భూమి ఉపరితల ఆకారం కారణంగా అంతటా ఒకే విధంగా వేడెక్కదు. భూమధ్యరేఖ వద్ద ఎక్కువగా, ధ్రువాల వద్ద తక్కువగా వేడెక్కుతుంది. దేశంలో దక్షిణాదిన వేడిగా, ఉత్తరాదిన చల్లగా ఉండటానికి ఇదే కారణం. ఆ విధంగా సౌర, భూ వికిరణాల వల్ల జరిగే శక్తి మార్పిడి, వాటి శాతాలపై పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. సౌరపుటాన్ని ప్రభావితం చేసే కారకాలు, రుతువుల వారీగా పగటి సమయంలో మార్పులు, వాటి ప్రభావాలు, వివిధ పదార్థాలకు ఉండే పరావర్తన శక్తి గురించి తెలుసుకోవాలి.

సౌరపుటం

సూర్యుడి నుంచి నిరంతరం యానకం అవసరం లేకుండా శక్తి విడుదల కావడాన్ని సౌర వికిరణం అంటారు. ఇది హ్రస్వ తరంగాల రూపంలో ప్రయాణిస్తుంది.

భూ వికిరణం లేదా భౌమ వికిరణం: భూమి నుంచి విడుదలయ్యే శక్తి. ఇది దీర్ఘతరంగాల రూపంలో ప్రయాణిస్తుంది. వాతావరణం ప్రధానంగా భౌమ వికిరణం ద్వారా వేడెక్కుతుంది.

సౌరపుటం (Insolation): భూమి వైపుగా ప్రసరించే సౌరశక్తిని సౌరపుటం అంటారు. ఇది మొత్తం సౌరశక్తిలో 1/2000 మిలియన్ వంతు లేదా 200 కోట్ల సూర్యకిరణాల్లో ఒక వంతు ఉంటుంది. సౌరపుటాన్ని ప్రభావితం చేసే అంశాలు- 1) సూర్యకిరణాల వాలు/ పతన కోణం/ సూర్యకిరణాలు వంగడం 2) పగటి సమయంలో మార్పు 3) భూమికి, సూర్యుడికి మధ్య ఉన్న దూరం 4) వాతావరణ పారదర్శకత



జనరల్ స్టడీస్ ప్రపంచ భూగోళ శాస్త్రం

1) సూర్యకిరణాల వాలు: భూమధ్యరేఖ నుంచి ధ్రువాల వైపు వెళ్లేకొద్దీ సూర్యకిరణాల వాలు పెరుగుతుంది. సూర్యకిరణాల తీవ్రత లేదా సాంద్రత తగ్గుతుంది. దీనికి పలు కారణాలున్నాయి.

i) భూమధ్యరేఖ వద్ద సూర్యకిరణాలు వాతావరణంలో తక్కువ దూరం, ధ్రువాల వద్ద వాతావరణంలో ఎక్కువ దూరం ప్రయాణిస్తాయి. దీనివల్ల భూమధ్యరేఖ వద్ద సూర్యకిరణాల తీవ్రత ఎక్కువగా ఉండి అధిక సౌరపుటాన్ని గ్రహిస్తుంది.



అరోరా బొరియాలిస్

ii) భూమధ్యరేఖ వద్ద పడే నిట్టనిలువు కిరణాలు తక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి ఎక్కువ సౌరపుటాన్ని ఇస్తే, ధ్రువాల వద్ద ఏటవాలు కిరణాలు ఎక్కువ ప్రదేశాన్ని ఆక్రమించి తక్కువ సౌరపుటాన్ని ఇస్తాయి.

iii) భూమికి, సూర్యుడికి మధ్య దూరం భూమధ్యరేఖ కంటే ధ్రువాల వద్ద అధికంగా ఉంటుంది.

✻ మహబూబ్‌నగర్ పట్టణం కంటే ఆదిలాబాద్‌లో సూర్యకిరణాల తీవ్రత తక్కువ. ✻ రాజస్థాన్‌తో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో సూర్యకిరణాల తీవ్రత ఎక్కువ. ✻ హైదరాబాద్ కంటే జైపుర్‌లో సూర్యకిరణాల తీవ్రత తక్కువ. ✻ సింగపూర్ కంటే బీజింగ్ పట్టణంలో సూర్యకిరణాల తీవ్రత అల్పం. ✻ జూన్ 21న ఉత్తరార్ధ గోళంలో అత్యల్ప సూర్యకిరణాల వాలు, అత్యధిక సూర్య కిరణాల సాంద్రత ఉంటుంది. ఇదే తేదీన దక్షిణార్ధ గోళంలో అత్యధిక సూర్యకిరణాల వాలు, అత్యల్ప సూర్యకిరణాల సాంద్రత ఉంటుంది. ✻ డిసెంబరు 22 నాడు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక సూర్యకిరణాల వాలు, అత్యల్ప తీవ్రత, దక్షిణార్ధ గోళంలో అత్యల్ప వాలు, అత్యధిక తీవ్రత ఉంటుంది. ✻ 0° రేఖాంశం వద్ద 100 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తే.- 1) 45°ల వద్ద 75 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది. 2) 66 1/2°ల వద్ద 50 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది. 3) 90°ల వద్ద 40 యూనిట్ల సూర్యపుటాన్ని భూమి గ్రహిస్తుంది.

2) పగటి సమయంలో మార్పు: రుతువుల్లో మార్పు రావడం పగటి సమయంలో మార్పు రావడానికి కారణమవుతుంది.

ఉత్తరార్ధ గోళంలో అక్షాంశాల వారీగా పగటి సమయం (గంటల్లో)

అక్షాంశం ఉనికి	డిసెంబరు 22	జూన్ 21
0°	12.00	12.00
20°	10.48	13.12
40°	9.08	14.52
60°	5.33	18.27
90°	0.00	24.00

నోట్: దక్షిణార్ధ గోళంలో దీనికి పూర్తి విరుద్ధంగా ఉంటుంది. అంటే ఉత్తరార్ధ గోళంలో డిసెంబరు 22 నాటి పరిస్థితులు జూన్ 21న దక్షిణార్ధ గోళంలో ఏర్పడతాయి.

3) సూర్యుడికి, భూమికి మధ్య దూరం: సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్న క్రమంలో పరిహేళి, అపహేళి ఏర్పడుతున్నాయి. పరిహేళికి, అపహేళికి మధ్య 7% సౌరపుట వ్యత్యాసం ఉంటుంది. పరిహేళి రోజు అధిక సౌరపుటం ఉంటుంది.

4) వాతావరణ పారదర్శకత: పరావర్తనం చెందించడం, గ్రహించడం, వెదజల్లడం ద్వారా వాతావరణం సౌరపుటాన్ని ప్రభావితం చేస్తుంది.

ఎ) పరావర్తనం ద్వారా: నష్టపోయే సౌరశక్తి మొత్తం - 1) మేఘాల పరావర్తనం ద్వారా 20% 2) వాతావరణ పరావర్తనం ద్వారా 6% 3) భూమి ఉపరితల పరావర్తనం ద్వారా 4% మొత్తం సౌరశక్తిలో భూమి పరావర్తనం చేసే సౌరశక్తి 30%. దీన్నే ఆల్బిడో అంటారు. తాజాగా కురిసిన మంచుకు ఆల్బిడో అత్యధికంగా 75-90% ఉంటుంది.

బి) గ్రహించడం ద్వారా: 1) మేఘాలు గ్రహించడం ద్వారా 3% 2) వాతావరణం గ్రహించడం ద్వారా 16% (మొత్తం 19%)

సి) పరావర్తనం ద్వారా 30%, గ్రహించడం ద్వారా 19%, సౌరశక్తిని నష్టపోగా మిగిలిన 51% సౌరశక్తిని భూమి, సముద్రాలు కలిపి సంయుక్తంగా గ్రహిస్తాయి. భూమి, సముద్రాలు గ్రహించిన 51% ని 100% అనుకుంటే అందులో 1) వాతావరణం 64% సౌరశక్తిని విభిన్న ప్రక్రియల ద్వారా నష్టపోతుంది. 2) ద్రవీభవన గుప్తోష్ణ ప్రక్రియ ద్వారా 23% 3) వహన ప్రక్రియ ద్వారా 7% 4) భూమి ఉపరితలం నేరుగా నష్టపోయేది 6% **నోట్:** భూమి గ్రహించిన నికర సౌరపుటం = 0 యూనిట్లు.

అరోరా బొరియాలిస్ లేదా ఉత్తర ప్రాంతపు వెలుగులు: ఉత్తర ధ్రువం మీద కటిక చీకటి ఉన్న 6 నెలల సమయంలో (సెప్టెంబరు నుంచి మార్చి) కనిపించే రంగురంగుల కాంతులు.

అరోరా ఆస్ట్రాలిస్ లేదా దక్షిణ ప్రాంతపు వెలుగులు: దక్షిణ ధ్రువం మీద కటిక చీకటి ఉన్న 6 నెలల సమయంలో (మార్చి నుంచి సెప్టెంబరు) కనిపించే రంగురంగుల కాంతులు. థర్మో ఆవరణంలో ఇవి ఏర్పడతాయి.

సౌర స్థిరాంకం: భూమిపై ఏకాంక వైశాల్యం ఉన్న ఉపరితలం గ్రహించే సౌర విద్యుదయస్కాంత వికిరణాల పరిమాణమే సౌరస్థిరాంకం.

సౌర దినం: ఒక రోజులో భూమి గ్రహించే సగటు సూర్యపుటాన్ని సౌర దినం అంటారు. భూమధ్యరేఖ ప్రాంతంలో సగటు సౌరదినాలు 350 ఉంటే, ధ్రువ ప్రాంతంలో 150 వరకు ఉంటాయి.



రచయిత: సక్కరి జయకర్

ర్యాంపు ఎక్కిస్తుండగా అదుపు తప్పిన కారు

మహిళ మృతి.. ఇద్దరికి గాయాలు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఇంటి పక్కన అద్దెకుంటున్న చెల్లితో మాట్లాడటానికి వెళ్లిన అక్కను ఊహించని విధంగా మృత్యువు కబళించింది. ఈ ఘటన ఉంగుటూరు మండలం నారాయణపురంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. నల్లజర్ల మండలం ఆవపాడుకు చెందిన సంకు నాగేశ్వరరావు తూనికలు, కొలతల శాఖలో పని చేస్తూ ఉద్యోగ విరమణ చేశారు. నారాయణపురంలో ఇల్లు నిర్మించుకొని భార్య ధనలక్ష్మి(57)తో కలిసి జీవిస్తున్నారు. ఇంటి పక్కనే సీతారామపురానికి చెందిన నడిమిండి వెంకటేశ్వరరావు ఇల్లు ఉంది. ఈ ఇంటి మొదటి అంతస్తులో ధనలక్ష్మి చెల్లెలు కుమారి అద్దెకుంటున్నారు. శనివారం సాయంత్రం పక్కింట్లోని చెల్లెలి వద్దకెళ్లారు. ఇదే సమయంలో వెంకటేశ్వరరావు తన భార్య లక్ష్మితో కలిసి కారులో బయటకెళ్లి ఇంటికొచ్చారు. లక్ష్మి కారు దిగి లోపలికి వెళ్లి ధనలక్ష్మితో మాట్లాడుతున్నారు. ఇంటి ప్రాంగణంలోని షెడ్డులో కారుని నిలిపేందుకు ర్యాంపు ఎక్కిస్తుండగా ఒక్కసారిగా అదుపు తప్పి ధనలక్ష్మి, లక్ష్మిలను ఢీకొంది. ప్రమాదంలో ధనలక్ష్మి మృతి చెందగా... లక్ష్మి, కారు నడుపుతున్న వెంకటేశ్వరరావు గాయపడ్డారు. వీరిని తాడేపల్లిగూడెంలోని ఓ ఆసుపత్రికి తరలించారు.

సీబీఐ అధికారంటూ ఉపాధ్యాయుడికి బెదిరింపులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో చెలరేగిపోతున్న సైబర్ నేరగాళ్లు ప్రజలను రోజుకో రకంగా మోసం చేస్తున్నారు. మీ కుమార్తెను మాదక ద్రవ్యాల కేసులో అరెస్టు చేశామని, రూ.50 వేలు చెల్లిస్తే విడిచి పెడతామంటూ ఓ ఉపాధ్యాయుడికి వాట్సప్ కాల్ చేసి బెదిరించారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. నారాయణపురానికి చెందిన శ్రీనివాసరావు బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఈయన కుమార్తె యుక్తా శ్రీజ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా విధులు నిర్వర్తిస్తున్నారు. గత నెల 24న శ్రీనివాసరావుకు ఓ వ్యక్తి వాట్సప్ ఫోన్ చేశాడు. తన పేరు బల్వర్‌సింగ్ అని, సీబీఐ అధికారినని, దిల్లీ నుంచి మాట్లాడుతున్నానని చెప్పాడు. మీ కుమార్తె యుక్తా శ్రీజని డ్రగ్స్ కేసులో అరెస్టు చేసి చెన్నై నుంచి దిల్లీ తీసుకొస్తున్నామని, రూ.50 వేలు పంపితే వదిలేస్తామని నమ్మబలికాడు. భయాందోళనకు గురైన శ్రీనివాసరావు కుమార్తెకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పారు. తాను పని చేసే కార్యాలయంలో ఉన్నానని చెప్పడంతో శ్రీనివాసరావు ఊపిరి పీల్చుకున్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

ముసునూరు, న్యూస్‌టుడే: భర్త, అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ విజయకుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. లింగపాలెం మండలం తోచిలకకు చెందిన దుబ్బాకు రాజేశ్‌కు, ముసునూరు మండలం చింతలవల్లికి చెందిన అనితతో 2006లో వివాహం అయింది. కొంతకాలం నుంచి అదనపు కట్నం కోసం తనను భర్తతో పాటు అతని కుటుంబ సభ్యులు మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల వెల్లువ

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల టెండర్లు దక్కించుకునేందుకు ఆశావహులు ఆసక్తి చూపుతున్నారు. రోజురోజుకూ దరఖాస్తుల సంఖ్య పెరుగుతోంది. శుక్రవారం నాటికి 115 దరఖాస్తులు రాగా, శనివారానికి ఆ సంఖ్య అమాంతం 480కి చేరింది. ఏలూరులో మందకొడిగా నమోదవుతుండగా- ప్రస్తుతం 24 దుకాణాలకు దరఖాస్తులందాయి. జిల్లాలో మొత్తం 144 మద్యం దుకాణాలుండగా.. ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 41 దుకాణాలకు 24, చింతలపూడిలో 16కు 110, భీమడోలులో 22కు 101, పోలవరంలో 12కు 62, జంగారెడ్డిగూడెంలో 16కు 69, నూజివీడులో 16కు 58, కైకలూరులో 21కి 55 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 114 దుకాణాలకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో 98కే ప్రస్తుతానికి దరఖాస్తులొచ్చాయి. మిగతా 46 దుకాణాలకు దరఖాస్తులు బోణీ కాలేదు.

బతుకు భారమై..

కన్న కొడుకు విక్రయానికి సిద్ధం

నూజివీడు, న్యూస్‌టుడే: బతుకు భారమై అప్పులు తీర్చలేక కన్న కొడుకుని విక్రయించేందుకు సిద్ధపడిన మహిళ గుట్టు రట్టయిన ఘటన ఏలూరు జిల్లా నూజివీడులో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. నూజివీడు పట్టణం ఆర్ఆర్ పేటకు చెందిన బత్తిన అప్పన్న, రెహానా 9 ఏళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి దుర్గానరేశ్, దుర్గాసాయిసింధు, విరాట్‌మధు అనే ముగ్గురు సంతానం. విరాట్‌మధుకు 11 నెలల వయసు. అప్పులు చేసిన భర్త అప్పన్న ఆర్థిక ఇబ్బందులతో ఆరు నెలల కిందట చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. దీంతో కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న రెహానాకు బతుకు భారం కావడంతో చిన్న కుమారుడు విరాట్‌మధును నూజివీడుకు చెందిన 11 ఏళ్ల నుంచి పిల్లలు లేని దంపతులకు రూ.2 లక్షలకు విక్రయించాలని ఒప్పందం చేసుకున్నారు. ముందుగా శుక్రవారం సాయంత్రం రూ.1.40 లక్షలను రెహానాకు ఆ దంపతులు అందజేశారు. మిగిలిన సొమ్ము బాలుడిని తీసుకెళ్లే సమయంలో చెల్లిస్తామని చెప్పారు. ఇదంతా గమనించిన స్థానికులు 112కు సమాచారం ఇవ్వడంతో గుట్టు రట్టయింది. నూజివీడు పట్టణ సీఐ పి.సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి బాలుడి క్రయ విక్రయానికి సిద్ధపడిన వారిని అదుపులోకి తీసుకుని ఏలూరులోని జిల్లా ప్రొటెక్షన్ యూనిట్‌కు తరలించారు. అక్కడి నుంచి వారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి పంపుతారని నూజివీడు ఐసీడీఎస్ సీడీపీవో నూరాణి తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జాతీయ రహదారి సమస్యలు పరిష్కరించాలి



ఎంపీ మహేశ్‌కుమార్‌కు సమస్యను విన్నవిస్తున్న తెదేపా నేత గన్ని

భీమడోలు, న్యూస్‌టుడే: ఉంగుటూరు నియోజకవర్గం మీదుగా వెళ్తున్న 216ఏ జాతీయ రహదారిపై గ్రామ కూడళ్ల వద్ద నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్‌కు తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. భీమడోలులోని గన్ని నివాసానికి శనివారం ఎంపీ రాగా, స్థానిక సమస్యలను వివరించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ... 216ఏ జాతీయ రహదారి నియోజకవర్గంలోని ఏడు గ్రామాల మీదుగా 39 కిలోమీటర్లు మేర ఉందన్నారు. గ్రామాల వద్ద రహదారి విభాగినిలు సరిగా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఆయా గ్రామాల పరిధిలో అనుసంధాన రోడ్డుతో పైవంతెనలు నిర్మించేలా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ధ్రువపత్రం ఇవ్వలేదని విద్యార్థి మనస్తాపం

కళాశాల వద్ద ఆత్మహత్యాయత్నం



బాధితుడ్ని పరామర్శిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

ఏలూరు నేరవార్తలు, అర్బన్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన తనకు ధ్రువపత్రం ఇవ్వకుండా కళాశాల యాజమాన్యం వేధిస్తోందని మనస్తాపానికి గురైన ఓ విద్యార్థి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వట్లూరుకు చెందిన చేబోయిన అచ్యుత్ ఎన్ఆర్‌పేటలోని ఓ జూనియర్ కళాశాలలో గతేడాది ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులయ్యారు. ఉన్నత విద్యాభ్యాసానికి ధ్రువపత్రం ఇవ్వాలంటూ విద్యార్థి కొన్నాళ్లుగా కళాశాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. రుసుం మొత్తం చెల్లించినా, యాజమాన్యం ధ్రువపత్రం ఇవ్వకపోవడంతో.. తీవ్ర మనస్తాపానికి గురై కళాశాల వద్దే పురుగుమందు తాగాడు. విద్యార్థిని స్థానికులు హుటాహుటిన స్థానిక సర్వజన ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడ తరలించారు. సమాచారం అందుకున్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కళాశాల వద్దకు చేరుకొని ఆందోళన చేశారు. అక్కడి కుర్చీలను ధ్వంసం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిస్థితిని అదుపు చేశారు. అధికారులు స్పందించి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

వీవోఏలను విధుల్లోకి తీసుకోవాలి



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వీవోఏలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో అక్రమంగా తొలగించిన వెలుగు వీవోఏలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ వెలుగు వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు డీఎన్‌వీడీ ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ... వీవోఏలకు అయిదు నెలల వేతన బకాయిలు చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఎప్పట్నుంచో విధులు నిర్వర్తిస్తున్న వీవోఏలను నూతన ప్రభుత్వం రాజకీయ వేధింపులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి రాజకీయ వేధింపులను మానుకోవాలని ఆయన కోరారు. సంఘ నాయకులు మేరీ, ఆదిలక్ష్మి, పావని, మరియమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పీఎంకేఎస్ నిధులు రూ.27.04 కోట్లు విడుదల

జిల్లాలో 1,35,201 మంది రైతులకు లబ్ధి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్(పీఎంకేఎస్) 18వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలో 1,35,201 మంది రైతులకు లబ్ధి చేకూరింది. వారి ఖాతాల్లో రూ.27.04 కోట్లు జమ అయ్యాయని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు దసరా సెలవులు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీ విద్యార్థులకు ఆదివారం నుంచి ఈ నెల 13 వరకు దసరా సెలవులు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ట్రిపుల్‌ఐటీల్లోని తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు శనివారం స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ మేరకు ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి సంబంధించిన బస్సులతో విద్యార్థులను వేంపల్లెకు తరలించారు. అలాగే క్యాంపస్ నుంచి కడప, పులివెందుల, రాయచోటి, అనంతపురం, తిరుపతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. సెలవులకు వెళ్లిన విద్యార్థులు ఈ నెల 14న ఆయా క్యాంపస్‌లకు చేరుకోవాలని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరం

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేలా అన్నదాతలు అవగాహన పెంచుకునే విధంగా కృషి చేయాలని వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు గోవిందరాజులు పేర్కొన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రధాన శాస్త్రవేత్త కరుణశ్రీ అధ్యక్షతన వ్యవసాయంలో ఆధునిక స్వయంచాలక పరికరాలు, వ్యవసాయ పద్ధతుల వినియోగంపై అవగాహన, బృంద చర్చ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వినియోగాన్ని తగ్గించి ఎరువుల సామర్థ్యాన్ని పెంచే విధంగా మార్కెట్‌లో వైర్లెస్, వైర్డ్ పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని ప్రత్యేక యాప్ ద్వారా చరవాణికి అనుసంధానం చేసి వినియోగించడం ద్వారా సాగు ఖర్చు తగ్గి మంచి దిగుబడులు రాబట్టవచ్చని వివరించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బిందు సేద్యంలో ఆటోమేటెడ్ విధానాలు రైతులకు చేరువ చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. మోబిటెల్ సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి యంత్ర పరికరాల పనితీరు వివరించారు. పరిశోధన సంచాలకురాలు మాధవి, శాస్త్రవేత్తలు గౌతమ్ దీక్షితులు, చెన్నకేశవరెడ్డి, రాఘవేంద్రరెడ్డి, దేవీ ప్రసాద్ రెడ్డి, దీప్తి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోవిందరాజులు

కొనసాగిన 'టెట్'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్షలు(టెట్) కొనసాగాయి. ఏలూరు సమీప సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాల కేంద్రంలో శనివారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 185కి 159 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 26 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 185కి 166 మంది హాజరై, 19 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఎస్. అబ్రహం తెలిపారు.

చోరీ కేసుల్లో నలుగురి అరెస్టు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతున్న నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. భీమవరానికి చెందిన జవ్వల తరుణ్(21), మామిడి దుర్గారావు (23), బేత దుర్గాప్రసాద్ (23), యంత్రపాటి రవి(20) జల్సాలకు అలవాటు పడ్డారు. సులభంగా డబ్బు సంపాదించుకునేందుకు ముఠాగా ఏర్పడ్డారు. పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, అనకాపల్లి, గుంటూరు తదితర జిల్లాల్లో ద్విచక్ర వాహనాలు, దేవాలయాలు, ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. నిడమర్రులో అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో... వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. ఆయా ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించడంతో అరెస్టు చేశారు. నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మంగళ సూత్రాలు, రూ.1000 నగదు స్వాధీనం చేసుకొని తాడేపల్లిగూడెం న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై దాడి కేసులో...

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంగానమ్మ జాతర ఊరేగింపులో రెండు వర్గాల మధ్య గొడవ... ఆపై అర్ధరాత్రి వేళ ఓ వర్గీయులు మరో వర్గానికి చెందిన వ్యక్తిపై కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసుకు సంబంధించి తొమ్మిది మంది నిందితులను రెండో పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ వెంకటరమణ కథనం మేరకు... గత నెల 29న రాత్రి ఏలూరు తంగెళ్లమూడి సమీప ఎమ్మార్పీ కాలనీలో గంగానమ్మ జాతర చేశారు. అదే రోజు అర్ధరాత్రి ఇంటికెళ్తున్న మానుకొండ వెంకటేశ్వరరావు అలియాస్ నాగేంద్రరావును కొందరు వెంబడించి కత్తులతో దాడి చేశారు. బాధితుడ్ని విజయవాడ తరలించి చికిత్స అందిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం తంగెళ్లమూడి సమీపంలో సంచరిస్తున్న 9 మంది నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో తంగెళ్లమూడి ఎమ్మార్పీ కాలనీకి చెందిన ఒల్లూరి వీరవెంకట సైకుమార్ అలియాస్ సై కుమార్, కబాడీగూడేనికి చెందిన పెనుమునూరి రామయ్య అలియాస్ రాము, మందం సునీల్, పరసా పవన్‌కుమార్, ఆముదాల అప్పలస్వామి కాలనీకి చెందిన కోమకుల సైకుమార్ అలియాస్ మల్లెపూలు, జంగారెడ్డిగూడెం మండలం దేవులపల్లికి చెందిన నందిపాము సురేశ్‌తో పాటు మరో ముగ్గురు మైనర్లు ఉన్నారని సీఐ వెల్లడించారు.

ఏలూరు
•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

8న కౌలు రైతుల రాష్ట్ర సదస్సు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 8న నిర్వహించే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. స్థానిక జడ్పీ అతిథి గృహం ప్రాంగణంలో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను శనివారం రైతు సంఘం, కౌలు రైతుల సంఘం నాయకులు ఆవిష్కరించారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావాలని కోరారు. ★ కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 18న విజయవాడలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ఇఫ్టూ అనుబంధ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. స్థానిక వైఎంహెచ్‌ఏ కేంద్రంలో శనివారం కరపత్రాలు ఆవిష్కరించారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు, పరిహారం, బీమా, రాయితీలు పొందాలంటే ఈ-పంట నమోదు ప్రామాణికమని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా అన్నారు. వెల్లమిల్లి, బాదంపూడి, బొమ్మిడిలో శనివారం ఆయన పర్యటించారు. ఈ-పంటలో నమోదైన రైతుల వివరాలు సక్రమంగా ఉన్నాయా...లేదా తనిఖీ చేశారు. వెల్లమిల్లిలో పీఆర్ 126 వరి రకం ధాన్యం పట్టుబడిని పరిశీలించారు. కొనుగోళ్ల సమయంలో తలెత్తే సమస్యల గురించి రైతులతో మాట్లాడారు. ఆయన వెంట ఏవో బాలిన వెంకటేశ్, వీఏఏలు పాల్గొన్నారు.

సొంతింటి కల.. సాకారమయ్యే వేళ!

ఉంగుటూరు, న్యూస్‌టుడే

మార్చి నెలాఖరుకు పూర్తి చేసేలా ప్రణాళిక | వడివడిగా ముందుకెళ్తున్న ఎన్డీయే ప్రభుత్వం

'మేం కట్టేది కాలనీలు కాదు... ఊళ్లు' అని ఇళ్ల పట్టాల పంపిణీ సమయంలో నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై)లో భాగంగా కేంద్రం నిధులు మంజూరు చేస్తే.. వైకాపా ప్రచార ఆర్భాటం చేసింది. సింహభాగం కాలనీల్లో సగం ఇళ్లూ పూర్తి చేయించలేకపోయింది. ప్రస్తుత అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం దృష్టి సారించింది. గతంలో మంజూరైన ఇళ్లు పూర్తి చేయకుంటే వచ్చే ఏడాది కొత్తగా మంజూరు చేసేందుకు ఇబ్బందులుంటాయి. ఈ నేపథ్యంలో వివిధ దశల్లో ఆపేసిన ఇంటి నిర్మాణాలు మళ్లీ పట్టాలెక్కించి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయించేందుకు 'మన ఇల్లు-మన గౌరవం' పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.


చేబ్రోలు హౌసింగ్ కాలనీలో అసంపూర్తిగా ఇంటి నిర్మాణం

7,036 ఇళ్లు మంజూరు

ఉంగుటూరు నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో 7,036 ఇళ్లు మంజూరయ్యాయి. పీఎంఏవై పథకంలో భాగంగా కేంద్రం రూ.1.80 లక్షలు మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేయలేదు. ఇళ్లు నిర్మించేందుకు లబ్ధిదారులకు మూడు ఐచ్ఛికాలు ప్రవేశపెట్టింది. ఎక్కువ శాతం మంది ఐచ్ఛికం-2ను ఎంచుకున్నారు. గత అయిదేళ్లలో 4,635 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. మిగతా 2,401 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. పీఎంఏవై కింద మంజూరైన నిధులు వచ్చే ఏడాది మార్చిలోపు వినియోగించుకోవాల్సి ఉంది. ఆ తర్వాత పీఎంఏవై 2.ఓ అమలు చేయనుండటంతో ప్రస్తుతమిచ్చే రూ.1.80 లక్షలు నిలిచిపోనున్నాయి.

నియోజకవర్గ సమాచారమిలా...

మండలం	మంజూరైన ఇళ్లు	పూర్తయినవి	పునాది దాటనిది	పునాది దాటింది	కిటికీ దశలో..	స్లాబు వేసింది	సిమెంట్ పూత
ఉంగుటూరు	2,507	1,744	442	116	139	60	6
భీమడోలు	2,050	1,258	365	192	135	60	40
నిడమర్రు	832	611	108	13	80	17	3
గణపవరం	1,647	1,022	360	79	95	47	43

అవగాహన కల్పిస్తున్నాం

మండలంలో 763 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. 'మన ఇల్లు-మన గౌరవం'లో భాగంగా మండల స్థాయి అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. మార్చి నెలాఖరుకు ఇళ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకుంటే భవిష్యత్తులో బిల్లులందవని తెలియజేస్తున్నాం.

- చింతలపూడి సతీశ్, గృహనిర్మాణ సంస్థ ఏఈ, ఉంగుటూరు


వంతెన వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసు

వాహన క్రమబద్ధీకరణకు చర్యలు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: నగరంలోని పవరుపేట రైల్వే కింది వంతెన వద్ద వాహనాల క్రమబద్ధీకరణకు ఇద్దరు పోలీసు సిబ్బందిని నియమించారు. పవరుపేట రైల్వే గేటు మూసివేత నేపథ్యంలో.. ప్రమాదకర రాకపోకలు, కింది వంతెన వద్ద ట్రాఫిక్ పెరుగుతున్న వైనంపై 'ప్రాణాలతో చెలగాటం' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పోలీసు అధికారులు స్పందించారు. కింది వంతెన వద్ద వాహనాల క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ కానిస్టేబుల్, హోంగార్డును నియమించారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకోవడంపై నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

పెదపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా గ్రామ సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఎండీ జమీలాబాను సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.

ఎడ్వర్డ్‌కు లయన్స్ క్లబ్ పురస్కారం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు సెంట్రల్ లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు తోట ఎడ్వర్డ్ అంతర్జాతీయ లయన్స్ క్లబ్ ద్వారా ప్రతిష్ఠాత్మక పురస్కారం పొందారు. 2023-24లో క్లబ్ అధ్యక్షుడిగా ఏలూరు, పరిసర గ్రామాల్లో పేదలకు విద్య, వైద్యం తదితరాలకు సంబంధించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవలకు గాను ఆయనకు పురస్కారం లభించింది. డీఎస్సీ-98 ఎంటీఎస్ ఉపాధ్యాయులు ఎండీ బాషా, బి.శర్మ, కె.కరుణానిధి, ఎ.ఏసుపాదం, షేక్ బాజీ తదితరులు అభినందించారు.

పరిశోధన ఫలాలు రైతులకు అందాలి

పెదవేగి, న్యూస్‌టుడే: పరిశోధన ఫలాలు రైతులకు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ అన్నారు. లక్ష్మీపురంలోని ఆయిల్‌పామ్ పరిశోధన కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి శనివారం సందర్శించారు. పరిశోధన కేంద్రంలోని శాస్త్రవేత్తల సమావేశమయ్యారు. పరిశోధన కేంద్రం ద్వారా చేపట్టిన ప్రయోగాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాతలకు ప్రయోజనాలు కలిగించే ప్రయోగాలను ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు అండగా ఉంటానన్నారు. ఎన్నికల హామీల మేరకు తాను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. పామాయిల్ రైతుల తరహాలోనే కోకో రైతులకూ గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కలుస్తానని ఆయన తెలిపారు. తెలంగాణకు చెందిన అశ్వారావుపేటకు చెందిన పలువురు రైతులు ఎంపీని కలిసి పామాయిల్ ధరలు పెంచేందుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.


అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే ప్రభాకర్

పేదల జీవితాల్లో వెలుగులు నింపుదాం

ఏలూరు అర్బన్, నగరం, గ్రామీణ, న్యూస్‌టుడే: పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక న్యూ అశోక్ నగర్‌లోని లయన్స్ కాంప్లెక్స్‌లో హేలాపురి లయన్స్ క్లబ్ అనుబంధ సంస్థ హేలాపురి లయన్స్ ట్రస్ట్ ఆధ్వర్యాన కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడారు. కృత్రిమ అవయవాల తయారీతో ఎందరో దివ్యాంగుల జీవితాల్లో మార్పులు తెచ్చారన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే దివ్యాంగులకు కృత్రిమ అవయవాల ఏర్పాటు చేసేందుకు సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. క్లబ్ ప్రతినిధులు కె.వేణుబాబు, మురళీమోహనరావు, పాపారావు నాయుడు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ గోపాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.


కృత్రిమ కాలును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి తదితరులు

గ్రామీణ సమస్యలు పరిష్కరించండి

గణపవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎన్డీయే ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. కేశవరంలో సీపీఎం మండల కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. నరాలశెట్టి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ... ఉండి కాలువపై శిథిలమైన బెయిలీ వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించాలన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచి, శ్మశానవాటిక రోడ్డును అభివృద్ధి చేయాలన్నారు. నాయకులు పి.లక్ష్మి, ఓంకారమ్మ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు తూర్పువీధి: 80081 23847	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే

సమస్య: శాంతినగర్ కూడలి నుంచి సెయింట్ గ్జేవియర్ వెళ్లే ప్రధాన మార్గం గుంతలతో అధ్వానంగా తయారైంది. ఈ దారిలో రాకపోకలు సాగించేందుకు పాదచారులు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. **- శ్రీనివాసరావు, స్థానికుడు**

సమాధానం: రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- వై.వి.కె.బాబుజీ, ర.భ.శాఖ ఈఈ**

సమస్య: విద్యానగర్ బిషప్‌హౌస్ ముందున్న సీసీ రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణమంటేనే ప్రయాణికులు హడలిపోతున్నారు. **- జయబాబు, అమీనాపేట**

సమాధానం: సమస్య నా దృష్టికి రాలేదు. రోడ్డును పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- భానుప్రతాప్, నగరపాలక అధికారి**

సమస్య: శాంతినగర్ 8వ రోడ్డులో నివాసాల ముందు చెత్తాచెదారాలు పేరుకుపోయాయి. దుర్వాసన రావడంతో పాటు దోమల బెడద అధికంగా ఉంది. **- డాక్టర్ బి.రమేశ్, స్థానికుడు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగిస్తాం. **- జి.చంద్రయ్య, నగరపాలక సహాయాధికారి**

సమస్య: శనివారపుపేట ఉన్నత పాఠశాల ఎదుట తాగునీటి పైపులైన్ లీకేజీ అవుతోంది. ఫలితంగా ఎగువ ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీరు అందడం లేదు. **- శ్రీనివాసరెడ్డి, స్థానికుడు**

సమాధానం: సిబ్బందిని పంపి తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం. **- వడ్డాది తాతబాబు, డీఈఈ**

పూడిక తొలగింపు

స్పందనకు వందనం

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: ఎన్.ఆర్.పేట జడ్పీ కార్యాలయం ఎదురు రోడ్డులోని కాలువల్లో ఎట్టకేలకు పూడిక తీయించారు. కాలువల్లో నెలలు తరబడి పూడిక తీయకపోవడంపై 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన గత నెల 29న వార్త ప్రచురితమైంది. పారిశుద్ధ్య తనిఖీదారు బట్టు ఏడుకొండలు స్పందించి సిబ్బందితో మురుగు కాలువల్లో పూడిక తీయించారు. దాంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెత్తాచెదారాలు...

ఏలూరు పోణంగి రోడ్డు వైఎస్సార్ కాలనీ ఆరో రోడ్డులోని కాలువలో పూడిక తీయించారు. కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంపై ఈ నెల 1న ప్రచురితమైన వార్తకు నగరపాలక అధికారి భానుప్రతాప్ స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయించారు.

దోమల నివారణ మందు పిచికారీ

ఒకటో పట్టణం బెనర్జీపేట బీజీబీవో పాఠశాల రోడ్డులోని మురుగు కాలువలో పూడిక తొలగించారు. దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. కాలువలో మురుగు పారకపోవడంపై ఈ నెల 2న ప్రచురితమైన వార్తకు నగరపాలక అధికారులు స్పందించారు.


ధ్రువపత్రాలు చూపుతున్న జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్‌సీసీ క్యాడెట్లు

భీమడోలు విద్యార్థుల ప్రతిభ

భీమడోలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవేంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్‌సీసీ క్యాడెట్లు 25 మంది 'బి' ధ్రువపత్రాలు సాధించారు. కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు మార్చిలో నిర్వహించిన 19(ఏ) ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 25 మంది క్యాడెట్లు 'బి' ధ్రువపత్రాలు పొందారు. బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థి జి.అశోక్‌చక్రి గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఎంపికయ్యారు. ఎన్‌సీసీ క్యాడెట్లను ప్రధానాచార్యులు బి.రవికుమార్, ఎ.మాధవి, ఎన్‌సీసీ అధికారి కె.శివశంకర్ తదితరులు అభినందించారు.


ప్రశంసాపత్రాలు అందుకున్న బాలలతో నిర్వాహకులు

ముగిసిన శిక్షణ తరగతులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: దసరా సెలవుల సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో హేలాపురి బాలోత్సవం, ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. హేలాపురి బాలోత్సవం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ఆలపాటి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ పొందిన బాలలకు ధ్రువపత్రాలు అందజేశారు. బియ్యపు గింజలపై అక్షరాలు రాయడం నేర్పిన శివప్రసాద్, అగ్గిపుల్లలపై బొమ్మలు చెక్కడం నేర్పిన సురేశ్‌ను అభినందించారు. ఏవీఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి నరసింహారావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు క్షేత్ర స్థాయి.. గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక బాలికోన్నత పాఠశాల పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులకు సమగ్ర శిక్షా, సెంటర్ వర్క్ స్కిల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యాన హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లపై శనివారం క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గణపవరం, సరిపల్లెలోని పలు వస్త్రదుకాణాలను సందర్శించారు. భవిష్యత్తులో విద్యార్థినులు రాణించేందుకు ఏయే రంగాలున్నాయి... రిటైల్ మార్కెట్లోని అవకాశాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని కె.బి.భాస్కరరావు, ఉపాధ్యాయినులు హిమగిరి, సీత ఉన్నారు.


ఉరేసుకొని యువకుడి మృతి

దెందులూరు, న్యూస్‌టుడే: ఉరి వేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన గాలాయిగూడెంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... గ్రామానికి చెందిన దర్శనపు నాగరాజు(31) ఏలూరు మండలం మల్కాపురానికి చెందిన ఓ మహిళతో కొన్నాళ్లుగా సహజీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఆమె నాగరాజును వదిలి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ మృతిపై కేసు.. పెదవేగి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు... నాగన్నగూడేనికి చెందిన చలపాటి రత్నకుమారి(50) గత నెల 29న రోడ్డు దాటుతుండగా పెదవేగి నుంచి వీరంపాలెం వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆమెను విజయవాడ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు ఎస్సై చెప్పారు.

అన్నపూర్ణే.. సదాపూర్ణే..

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. మూడో రోజు శనివారం అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఏలూరు సత్రంపాడులోని అంబికాదేవి, సౌభాగ్యలక్ష్మిదేవి, దత్తాశ్రమంలోని శ్రీనం దత్తనాథక్షేత్రం, పత్తేబాద, బావిశెట్టివారిపేట కనకదుర్గమ్మ, దక్షిణపు వీధిలోని మహిషాసురమర్ధిని, తంగెళ్లమూడిలోని కాళిమాత తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. నిడమర్రు మండలం మందలపర్రులో ఉమానీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రం, పెదనిండ్రకొలను తూర్పుపేట రామాలయంలో అమ్మవార్లను అన్నపూర్ణదేవిగా అలంకరించారు. పత్తేపురంలో కనకదుర్గమ్మ ఆలయంలో పెద్దఎత్తున అన్న సమారాధన చేశారు. భీమడోలు మండలం వడ్లపట్ల, పూళ్లలో అమ్మవార్లకు విశేష పూజాదికాలు నిర్వహించారు. గుండుగొలనులోని మల్లేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబను రూ.6 లక్షలతో ధనలక్ష్మిగా అలంకరించారు. పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. ఉంగుటూరు మండలం నారాయణపురం, కైకరం, చేబ్రోలు, వెల్లమిల్లి, గొల్లగూడెం, నాచుగుంట తదితర గ్రామాల్లోని కనకదుర్గమ్మ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే బృందం**


గణపవరం: అన్నపూర్ణదేవిగా..


ఏలూరు: సత్రంపాడులో..


సత్యసాయి సేవా సమితిలో..


బావిశెట్టివారిపేటలో..


ఉంగుటూరు: కనకదుర్గమ్మ


పెదపాడు: రాట్నాలమ్మ


భీమడోలు: ధనలక్ష్మిగా..

అవి ఇవి అన్నీ

విశ్వకర్మ యోజన అమల్లో నిర్లక్ష్యం.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్రంప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలులో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.శివకేశవరావు శనివారం ఒక ప్రకటనలో ఆక్షేపించారు.

ఆలయాభివృద్ధికి విరాళం.. ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తపేటలో పరమటమ్మ(గుణాలమ్మ) ఆలయాభివృద్ధికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు జల్లా వీరభద్రరావు రూ.30 వేలు విరాళమిచ్చారు. అమ్మవారికి అలంకరించే ఆభరణాల నిమిత్తం ఉపాధ్యాయుడు బాబూరావు రూ.10,116 అందజేశారు. దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాలు బహూకరించారు.

మాజీ సైనికుడికి స్వాగతం.. ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఉంగుటూరుకు చెందిన బండారు గిరీశ్‌కుమార్ వైమానిక దళంలో 20 ఏళ్లు పని చేసి సార్జెంట్ హోదాలో ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. శనివారం స్వగ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు స్వాగతం పలికి సత్కరించారు. సర్పంచి బండారు సింధు, ఎంపీటీసీ సభ్యుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గాలాయిగూడెంలో హిజ్రాల హల్‌చల్.. దెందులూరు, న్యూస్‌టుడే: గాలాయిగూడెంలో హిజ్రాలు శనివారం హల్‌చల్ చేశారు. రోడ్డుపై వాహనాలు ఆపి నగదు డిమాండ్ చేశారు. స్థానికంగా ఓ కిరాణా దుకాణానికి వెళ్లి డబ్బు అడగ్గా- అడిగినంత సొమ్ము ఇవ్వలేదని దౌర్జన్యానికి దిగారు. ఈ విషయమై దెందులూరు పోలీసులను వివరణ కోరగా... హిజ్రాల కోసం గాలిస్తున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వికటించిన శస్త్రచికిత్స

ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సకాలంలో సరైన వైద్యం చేయకపోవడంతో అనారోగ్యానికి గురైన ఓ బాధితురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితుల కథనం మేరకు... కైకలూరు మండలం దేవిచింతపాడుకు చెందిన తానేటి నాగమణి కడుపు నొప్పి బాధపడుతోంది. 2 నెలల క్రితం ఏలూరు ఎన్‌ఆర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. శస్త్రచికిత్స చేసి కడుపులోని కణితి తొలగించారు. 15 రోజుల కిందట ఆమె ఆరోగ్యం మరోమారు క్షీణించింది. మరో ఆసుపత్రిలో పరీక్షలు చేయించగా- క్యాన్సర్ ఉన్నట్లు చెప్పారు. కణితి తొలగింపు శస్త్రచికిత్స సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇన్‌ఫెక్షన్ సోకిందని పేర్కొనడంతో... బాధితురాలితో సహా కుటుంబ సభ్యులు, బంధువులు ఎన్‌ఆర్‌పేటలోని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రసవత్తరంగా బాస్కెట్‌బాల్ పోటీలు

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: స్థానిక అల్లూరి సీతారామరాజు మైదానంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం, సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు ఆధ్వర్యాన టి.మోహన్‌కుమార్ మెమోరియల్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు శనివారం రెండో రోజుకు చేరాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 260 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ జనరల్ సెక్రటరీ జి.చక్రవర్తి పోటీలను వీక్షించారు.


క్వార్టర్ ఫైనల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

సదుపాయాల కల్పనకు వినతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నగర శివారు సుందరయ్య కాలనీ, శ్రీనివాస్ నగర్, గ్రీన్ సిటీ, కొత్తూరు ఇందిరమ్మ కాలనీలకు రహదారుల సౌకర్యం కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక 19వ డివిజన్ సుందరయ్య కాలనీలో శనివారం నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ.. ఆయా కాలనీల్లో రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, తాగునీటి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.

కుటుంబీలకు అప్పగింత

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇంటి నుంచి అలిగి వెళ్లిపోయిన వివాహితను పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారి కథనం మేరకు... పోణంగికి చెందిన కొప్పల అఖిల భర్తతో గొడవ పడి మూణ్నెల్ల చిన్నారిని తీసుకొని ఈ నెల 4న ఇంటి నుంచి వెళ్లిపోయారు. బాధిత కుటుంబ సభ్యులు గ్రామీణ పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు. విజయవాడలో వివాహిత ఉన్నట్లు గుర్తించారు. ఆమెను తీసుకొచ్చి శనివారం బాధిత కుటుంబీకులకు అప్పగించారు.

బాధ్యతల స్వీకరణ

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయ ఏవోగా పి.అలివేలు బాధ్యతలు స్వీకరించారు. ఈమె తణుకు నుంచి బదిలీపై ఇక్కడికొచ్చారు. మండల పంచాయతీ విస్తరణాధికారిగా ఎన్.డి.స్వామి బాధ్యతలు చేపట్టారు. ఈయన దెందులూరు నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఈవోపీఆర్డీగా పని చేసిన చంద్రశేఖర్ ఉంగుటూరు మండలానికి బదిలీ అయ్యారు.


అలివేలు

ఎన్‌టీఏ రాష్ట్ర కార్యదర్శిగా లూర్ధుమాత

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: 'నోబుల్ టీచర్స్ అసోసియేషన్'(ఎన్‌టీఏ) రాష్ట్ర కార్యదర్శిగా జిల్లాకు చెందిన పి.లూర్ధుమాత ఎన్నికయ్యారు. గుంటూరులో శనివారం నిర్వహించిన సంఘ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో... ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ వెంకటరమణారావు, టి.మురళి తెలిపారు. లూర్ధుమాతను సంఘ జిల్లా ఆర్థిక కార్యదర్శి బి.రాము, రాష్ట్ర కార్యదర్శి టి.విజయానంద్ తదితరులు అభినందించారు.



పోలవరం

•పోలవరం •చింతలపూడి

పరిశోధన క్షేత్రం భూ సర్వే పూర్తి

టి.నరసాపురం న్యూస్‌టుడే: అల్లంచర్లరాజుపాలెంలోని 40 ఎకరాల విత్తన పరిశోధన క్షేత్ర భూమిని తహసీల్దార్ సత్యసాయిబాబా ఆధ్వర్యంలో సర్వే పూర్తిచేసినట్లు ఏవో బి.సుమలత శనివారం తెలిపారు. ఆ భూమికి సంబంధించి స్థానిక రైతులకు వ్యవసాయ శాఖకు మధ్య ఎంతో కాలంగా సరిహద్దు తగాదా ఉంది. ఇటీవల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించి వెంటనే సర్వే చేయించి, వ్యవసాయ శాఖకు అప్పగిస్తామని తెలిపారు. ఆయన ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సరిహద్దులు చూపారని ఏవో పేర్కొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం



దాతకు పత్రం అందజేస్తున్న సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.1.50 లక్షల విరాళం సమకూరింది. హైదరాబాద్‌కు చెందిన గోపిశెట్టి చంద్రశేఖర్ ఆ మొత్తాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం.. దాతను ప్రత్యేకంగా అభినందించి, స్వామి వారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రం ఇచ్చారు.

అటవీశాఖాధికారిగా వలీ

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం అటవీశాఖ డివిజన్ ఎస్.వలీ బాధ్యతలు స్వీకరించారు. జంగారెడ్డిగూడెం అటవీ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న ఆయన బదిలీపై పోలవరం వచ్చారు.

ఎంపీడీవోగా కృష్ణ ప్రసాద్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఎంపీడీవోగా కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జీలుగుమిల్లిలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన కె.విజయప్రసాద్ తూర్పుగోదావరి జిల్లా పి.గన్నవరం వెళ్లారు.

మదన గోపాలస్వామికి ప్రత్యేక పూజలు

కొయ్యలగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మదనగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు విష్ణు సహస్రనామ, వేద పారాయణం చేశారు. ఆలయ మండపంలో శరన్నవరాత్రి ఉత్సవ వేదిక వద్ద అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

కాలినడకన కనకదుర్గమ్మ సన్నిధికి..

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని పట్టిసీమ గ్రామానికి చెందిన భవానీ భక్తులు 48 రోజుల దీక్ష అనంతరం ఇరుముడులు కట్టుకుని శనివారం కాలినడకన విజయవాడ కనకదుర్గమ్మ గుడికి బయలుదేరారు. మంగళవారం నాటికి కొండకు చేరుకుని గిరి ప్రదక్షిణలు చేసి ఇరుముడులు సమర్పిస్తామని భవానీలు పేర్కొన్నారు.

నిర్వాసితుల.. వైద్యం గాల్లో దీపం!


తాడువాయి (జంగారెడ్డిగూడెం పట్టణం), న్యూస్‌టుడే: పోలవరం నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల ఆలనాపాలనా చూసేవారు లేక పునరావాస కాలనీల్లో మగ్గుతున్నారు. వారికి అందాల్సిన మౌలిక వసతుల మాట అటుంచితే.. ఏదైనా సుస్తీచేస్తే మందో మాకో ఇచ్చే వారు సైతం కరవయ్యారు. వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం మండలాలకు చెందిన నిర్వాసితులను జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లావారిగూడెంలో పునరావాసం కల్పించారు. అయితే కాలనీలకు వచ్చి ఏళ్లు గడుస్తున్నా ఆసుపత్రి నిర్మాణం మాత్రం పూర్తికాలేదు. జ్వరాలు ప్రబలి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు మూడు నెలల క్రితం డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ఏఎన్ఎంలే వైద్యం అందిస్తున్నారు. జంగారెడ్డిగూడెం వెళ్లి ప్రైవేటు ఆసుపత్రుల్లో చూపించుకోవాలంటే రవాణా ఛార్జీలతో పాటు రూ.వేలల్లో ఖర్చవుతుందని భయపడి ఎంతోకొంత ఇచ్చి ఆర్ఎంపీలు, ఇతర ప్రైవేటు వ్యక్తులతో వైద్యం చేయించుకుంటున్నారు.



• వేలేరుపాడు మండల నిర్వాసితులకు సంబంధించి ఆరు నెలల కిందట చల్లావారిగూడెం పునరావాస కాలనీలో ఖాళీగా ఉన్న ఓ ఇంట్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి వైద్యురాలిని నియమించారు. రెండు నెలల కిందట ఆమె బదిలీపై వెళ్లిపోయారు. అప్పటి నుంచి రోగులకు ఏఎన్ఎం ఒక్కరే వైద్యం చేస్తున్నారు. ఫ్యాన్లు, పడకలు, కుర్చీలు, ఫ్రిడ్జ్ సైతం లేవు. అలాగే సెలైన్ పెట్టే స్టాండ్లు సైతం లేకపోవడంతో గదిలోని కిటికీలకు సీసాలు కట్టి రోగులకు ఎక్కిస్తున్నారు.

వేలేరుపాడు మండల నిర్వాసితులకు వైద్య సేవలు అందించేందుకు రూ.6.5 కోట్లతో చల్లావారిగూడెం పునరావాస కాలనీలో నిర్మాణ దశలో ఉన్న 30 పడకల ఆసుపత్రి భవనం. వైకాపా హయాంలో గుత్తేదారుకి బిల్లులు చెల్లించకపోవడంతో ఏడాది కిందట పనులు నిలిచిపోయాయి.





పునరావాస కాలనీ

నాటు మందు వాడుతున్నా..



'కాలి వేలుకి పది రోజుల కిందట దెబ్బ తగిలింది. స్థానికంగా వైద్యం పొందినా తగ్గలేదు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాలంటే డబ్బులు లేక నాటు మందు రాస్తున్నా. నా భార్యకు కూడా అనార్యోగంగా ఉండటంతో భద్రాచలంలోని ప్రభాత్వాసుపత్రిలో చూపిస్తున్నాను'అని చిలకాని సీతారాములు అన్నారు.

రూ.8 వేలు ఖర్చు



'కొద్ది రోజులగా జ్వరంతో బాధ పడుతున్నా. కాలనీలో వైద్యుడు లేకపోవడంతో తాడువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించా. అంతా బాగానే ఉందన్నారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లా. అక్కడ పరీక్షల్లో టైఫాయిడ్ అని తేలింది. రక్తకణాల సంఖ్య తక్కువగా ఉందని మందులిచ్చారు. సుమారు రూ.8వేలు అయ్యింది'అని జి.సుజాత తెలిపారు.

వైద్యుడిని నియమించేలా చర్యలు

'పునరావాస కాలనీలో ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతులు కల్పిస్తాం. నిర్వాసితులకు ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులతో మాట్లాడి వైద్యుడిని నియమించేలా చర్యలు తీసుకుంటాము'అని జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య తెలిపారు.

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: చింతలపూడి వెలమపేట కాలనీలో కాలువలు లేక మురుగు రహదారిపై నిలుస్తోంది. దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. **-నాగు, స్థానికుడు**

సమాధానం: ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో కాలువల నిర్మాణం జరుగుతోంది. మిగిలిన వాటిని కూడా పూర్తిచేస్తాం.
-పావని, పురపాలక కమిషనర్

స్వాగత వేడుకలతో సందడి



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేశారు. కొత్త విద్యార్థులకు స్వాగతం పలికారు. డిగ్రీ పూర్తి చేసిన వారికి వీడ్కోలు పలికారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ బాబు, ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గిరిబాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు మధు, వెంకటాచార్యులు, బదరీనారాయణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన అవసరం



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి కిశోర్‌కుమార్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: రక్షణ చట్టాలతో పాటు ప్రభుత్వం అందించే పథకాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక డీసీసీబీ కల్యాణ మండపంలో శనివారం మహిళా సాధికారత అనే అంశంపై జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి కిశోర్‌కుమార్, జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్ఆర్ తేజస్వీలు మాట్లాడారు. ఆర్డీవో అద్దయ్య, తహసీల్దార్ స్లీవజోజి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీవో బ్యూల, ఎస్సై జబీర్, వెలుగు ప్రాజెక్టు మేనేజర్ రామారావు, పలువురు న్యాయవాదులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు వివరాల సమగ్ర తనిఖీ

పోలవరం, న్యూస్‌టుడే: ఈ-క్రాప్ నమోదులో పొరపాట్లను సరిదిద్దేందుకు జిల్లా వ్యవసాయ అధికారి ఎస్కే హబీబ్‌బాషా సిబ్బందితో కలిసి శనివారం మండలంలోని ప్రగడపల్లి, కొత్తపట్టిసీమ, ఎల్ఎన్డీపేట, పట్టిసీమ గ్రామాలకు చెందిన రైతులను వెంటబెట్టుకొని వెళ్లి వరి చేలను పరిశీలించారు. వివరాల పరిశీలన అనంతరం లబ్ధిదారుల జాబితాలను రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ-పంట, ఈకేవైసీ పూర్తయ్యాక ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవచ్చని హబీబ్‌బాషా పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు పీజీ బుజ్జిబాబు, కె.రాంబాబు పాల్గొన్నారు.

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం ప్రగడవరం, దేశవరం, శంకుచక్రపురం, పొనుకుమాడు గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్‌బాషా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీలోపు ఈక్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. 13వ తేదీ వరకు సామాజిక తనిఖీ ఉంటుందని, రైతులు వాటిని పరిశీలించుకోవాలన్నారు. అనంతరం వరి పంటలను పరిశీలించి, దస్త్రాలు తనిఖీ చేశారు. ఏడీఈ నాగబాబు, ఏవో మీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.



కొత్తపట్టిసీమలో వరిచేలను పరిశీలిస్తున్న హబీబ్‌బాషా

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్‌బాషా శనివారం జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం, తిరుమలాపురం, గురవాయిగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించారు. గురవాయిగూడెంలో పీఎం కిసాన్ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. ఏడీ బుజ్జిబాబు, ఏవో పోశారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పొట్ట దశలో ఉన్న వరిపైరులో సస్యరక్షణ చర్యలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా రైతులకు సూచించారు. కొయ్యలగూడెం మండలంలో పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సేంద్రియ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. మండల వ్యవసాయాధికారి చెన్నకేశవులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజా వినతుల పరిష్కారానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

లింగపాలెం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. లింగపాలెం మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలపై వినతులు సేకరించారు. వాటిని వారం లోగా పరిష్కరించి, తనకు నివేదించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.వాణి, తహసీల్దార్ మహ్మద్ నజీముల్లాషా, నాయకులు చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

7న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుంజా జ్యోతి శనివారం తెలిపారు. ఎంపీపీ కారం శాంతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి శాఖాధికారులందరూ సమగ్ర నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

మురుగు మయం.. రోగాల భయం..!



చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి నగర పంచాయతీగా మారి నాలుగేళ్లు దాటినా పారిశుద్ధ్యం మాత్రం అంతంత మాత్రంగా ఉంటోంది. తహసీల్దార్, ఎంపీడీవో, ఐసీడీఎస్ కార్యాలయం, కొత్త బస్టాండ్, పట్టణ ప్రధాన రహదారి పొడవునా ఎక్కడ చూసినా మురుగు, చెత్తతో అపరిశుభ్ర వాతావరణం నెలకొందని ప్రజలు వాపోతున్నారు. అగ్నిమాపక కూడలిలో అయితే పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ప్రధాన రహదారిపైనే తాగునీటి పైపులైను లీకవుతుండటంతో కలుషిత జలాలు సరఫరా అవుతున్నాయి. నాగిరెడ్డిగూడెం వెళ్లే రహదారి సమీపంలో విద్యుత్తు ఉప కేంద్రం ముందు నుంచి మార్కెట్ యార్డు వరకు ఇరువైపులా మురుగు ప్రవహిస్తోంది. భట్టువారిగూడెం, దేవుడి మాన్యం కాలనీ, బోయగూడెం, ఎన్వీఎన్ కాలనీ, ఛార్లెస్‌నగర్, కొవ్వూరిగూడెం, ముస్లిం వీధి ఇలా పట్టణం మొత్తం మురుగు, వ్యర్థాలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. రహదారులపైకి మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరిస్తాం'అని కమిషనర్ పావని తెలిపారు.

బాబా ఆలయంలో చోరీ



లభ్యమైన ఖాళీ హుండీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పాతబస్టాండ్ వద్ద శిర్డీ సాయిబాబా ఆలయంలో చోరీ జరిగింది. శుక్రవారం రాత్రి పూజల అనంతరం అర్చకులు ఆలయ తలుపులు మూసి ఇంటికి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం వచ్చి చూసేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. లోపల ఉన్న హుండీ కనిపించలేదు. సీసీ కెమెరాల తీగలు సైతం కత్తిరించి ఉన్నాయి. దీంతో సుబ్రహ్మణ్యశర్మ పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై జబీర్ ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆలయ హుండీని పట్టణ శివారులోని వైఎస్ఆర్ కాలనీ సమీపంలోని పొదల్లో స్థానికులు గుర్తించారు. రూ.50వేల వరకు నగదు ఎత్తికెళ్లి ఉంటారని చెబుతున్నారు.

మాతా.. అన్నపూర్ణేశ్వరీ!

దేవీ నవరాత్రుల్లో భాగంగా మూడో రోజైన శనివారం అమ్మవార్లు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజల్లో మహిళలు భారీగా పాల్గొన్నారు. లలితా సహస్రనామ పారాయణ చేశారు. అన్నదానాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. -న్యూస్‌టుడే, బృందం



బుట్టాయగూడెంలో శాకంబరిగా..



నూకాలమ్మ ఆలయంలో పూజలు



కామవరపుకోటలో గాయత్రీ దేవిగా కనక దుర్గమ్మ



అన్నపూర్ణాదేవి అలంకరణలో జంగారెడ్డిగూడెం గ్రామ దేవత గంగానమ్మ



వాసవీ కన్యకాపరమేశ్వరి



బయ్యనగూడెంలో కనకదుర్గమ్మ

వివాహిత అదృశ్యం

లింగపాలెం, న్యూస్‌టుడే: అయ్యప్పరాజుగూడేనికి చెందిన మహిళ గత నెల 25న ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లేకపోవడంతో ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై శనివారం కేసు నమోదు చేశారు.

వ్యక్తిపై దాడి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం వేగవరానికి చెందిన రాముల శ్రీను, మారుమూడి గుంద్రయ్యలు.. తమ కుటుంబాలతో ఓ ఇంట్లో వేర్వేరు వాటాల్లో అద్దెకుంటున్నారు. వారి మధ్య నీటి కుళాయి విషయంలో గతంలో గొడవలు జరిగాయి. వ్యక్తిగత విషయమై శుక్రవారం శ్రీను.. అతడి భార్యతో గొడవపడి కేకలు వేశాడు. తనని తిడుతున్నాడని భావించిన గుంద్రయ్య గొడవకు దిగాడు. ఆ సమయంలో శ్రీనుపై దాడిచేసి గాయపరిచాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ ఉమాశంకర్ తెలిపారు.



పోలవరం పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు


ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలం వెంకటాపురం సమీపంలోని కొవ్వాడ కాలువ నుంచి ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శనివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం దొండపూడికి చెందిన రెండు, హుకుంపేట, రాంపాలెం గ్రామాలకు చెందిన ఒక్కో ట్రాక్టర్‌లో అనుమతి లేకుండా ఇసుక తీసుకెళుతుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ చెప్పారు.

ఆటో బోల్తా.. ముగ్గురికి గాయాలు

పోలవరం, న్యూస్‌టుడే: ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో అదుపు తప్పి మరో ఆటో బోల్తాపడిన ఘటనలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదం పోలవరం మండలం వెంకటాపురం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలవరానికి చెందిన మహేశ్, హిమబిందు, మహిమబిందులు జంగారెడ్డిగూడెం వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి ఆటోలో వస్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి ఎదురుగా అతి వేగంతో వస్తున్న మరో ఆటోను తప్పించే క్రమంలో వారి వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలు కావడంతో తొలుత పోలవరం సామాజిక ఆరోగ్యకేంద్రానికి, అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనంలో రాజమహేంద్రవరం తరలించారు.

నిరుపయోగంగా మంచినీటి శుద్ధి యంత్రం



బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం మారుమూల గ్రామం ఉప్పరిల్లలో కేఆర్‌పురం ఐటీడీఏ ద్వారా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి యంత్రం (ఆర్వో కేంద్రం) మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారింది. సమగ్ర అభివృద్ధి పథకం (సీసీడీపీ) కింద 2022 ఫిబ్రవరిలో ఈ యూనిట్‌ను గ్రామంలోని మంచినీటి ట్యాంకుకు అనుసంధానం చేసి అమర్చారు. ఇందుకోసం రూ.2 లక్షలు వెచ్చించారు. కొన్ని నెలలు బాగానే పనిచేసింది. ఆ తరువాత యూనిట్ మోటారు, యంత్ర పరికరాలు మరమ్మతులకు గురయ్యాయి. అప్పటి నుంచి వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోని తీసుకువచ్చేందుకు పట్టించుకున్న నాథుడు కొరవడ్డారని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులు చేయించాలని ఐటీడీఏ అధికారులకు పలుమార్లు విన్నవించామని తెలిపారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సత్వరం మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఏపీవో పీవీఎస్ నాయుడు తెలిపారు.



గుంత.. చూడకపోతే చింత

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: జీలుగుమిల్లి నుంచి పి.రాజవరం వెళ్లే రహదారిలో యర్రవరం నిర్వాసిత కాలనీ వద్ద భారీ గుంత ఏర్పడింది. దగ్గరకు వచ్చే వరకు గుర్తించలేకపోతున్నారు. దీంతో వాహన చోదకులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అసలే అంచులు లేని రహదారి కావడం.. ఉన్న కాస్త దారిలో మీటరు పొడవు, నాలుగు అడుగుల లోతు గొయ్యి పడటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రసవత్తరంగా రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు



క్వార్టర్ ఫైనల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

ఏలూరు తూర్పువీధి, న్యూస్‌టుడే: స్థానిక అల్లూరి సీతారామరాజు మైదానంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం, సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులు ఆధ్వర్యాన టి.మోహన్‌కుమార్ మెమోరియల్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు శనివారం రెండో రోజుకు చేరాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి సుమారు 260 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఏపీ పోలీసు, రామచంద్రాపురం, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, గుంటూరు, వీజీహెచ్ నూజివీడు, చిత్తూరు, ఏలూరు-బి జట్లకు క్వార్టర్ ఫైనల్ పోటీలకు చేరాయి. ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ జనరల్ సెక్రటరీ జి.చక్రవర్తి పోటీలను వీక్షించారు.

ప్రజల సొమ్ము రాళ్లపాలు



పోలవరం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో 'జగనన్న భూసర్వే' నిమిత్తం రూ.లక్షలు ఖర్చుచేసి తీసుకొచ్చిన రాళ్లు మండలంలోని పట్టిసీమ రేవులో గుట్టగా పడి ఉన్నాయి. అప్పట్లో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో పట్టిసీమ ఒకటి. ప్రత్యేకంగా నియమించిన అధికారులు రెండు, మూడు నెలలు తిరిగి సర్వే చేసి రాళ్లు వేయించారు. మిగిలిన వాటిని ఎవరికి కనిపించకుండా ఒక మూలన పెట్టడంతో ప్రజల సొమ్ము ఈ విధంగా రాళ్ల రూపంలో మూలకు చేరిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

నష్ట పరిహారం చెల్లించాలంటూ ధర్నా



రహదారిపై మృతదేహంతో ఆందోళన చేస్తున్న బంధువులు, గ్రామస్థులు

వేలేరుపాడు, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ప్రమాదంలో శుక్రవారం చనిపోయిన చిన్నబుర్రతోగుకు చెందిన బాలుడు వంశీ(16) కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలంటూ భూదేవిపేటలో శనివారం బాధిత బంధువులు, గ్రామస్థులు రహదారిపై ధర్నా చేశారు. సుమారు మూడు గంటల పాటు బాలుడి మృతదేహాన్ని రహదారిపై ఉంచి వాహనాల రాకపోకలు స్తంభింపజేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో చర్చించారు.

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

వైభవంగా వినాయకుని విగ్రహ ప్రతిష్ఠ



కలిదిండి, న్యూస్‌టుడే: కోరుకొల్లు శివారు మండబయలు కాలనీలో శ్రీవర సిద్ధి వినాయకుని నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ఠను శనివారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కోరుకొల్లు, ఆవకూరు, కొచ్చెర్ల, బొమ్మినంపాడు, అల్లూరు, వేమవరప్పాడు, సానారుద్రవరం గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు : 99486 40551	కైకలూరు: 73060 88555
ముసునూరు : 93983 81268	కలిదిండి: 90594 84862

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే

సమస్య: నూజివీడు పట్టణం ఏరియా ఆసుపత్రి మూడో గేటు ఎదురుగా విద్యుత్తు తీగలు నేలపై పడి ఉన్నాయి. వెంటనే వాటిని తొలగించాలి. **- నాగేశ్వరరావు, నూజివీడు**

సమాధానం: విద్యుత్తు తీగలను వెంటనే తొలగించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటాం. **- సత్యనారాయణ విద్యుత్తు ఏఈ**

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే

సమస్య: ఆగిరిపల్లి హిందూ శ్మశాన వాటికలో వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారు. విష సర్పాలు సంచరిస్తున్నాయి. అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోండి. **- గ్రామస్థుడు, ఆగిరిపల్లి**

సమాధానం: వీధి దీపాలు వెలిగేలా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. **- బొల్లినేని ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, ఆగిరిపల్లి**

ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలి

నూజివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘ నూజివీడు శాఖ సమావేశం శనివారం నిర్వహించారు. దంత వైద్యుడు కె.రేవంత్ ఆధ్వర్యంలో దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 12వ పే రివిజన్ కమిషన్ అమలు చేయాలని, పింఛనుదారులకు చెల్లించే అదనపు క్వాంటం పింఛన్ సవరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.సింగ్, సత్యనారాయణ, పి.పిచ్చయ్య, పి.మాధవరావు, వి.స్వామి ప్రభాకర్, కె.దాసన్ తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న వైద్యుడు రేవంత్

సీపీఐ సభ్యత్వాల నమోదు

ముసునూరు, న్యూస్‌టుడే: దేశమంతటా కమ్యూనిస్టు పార్టీ బలపడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తేనే పేద ధనిక వ్యత్యాసాలు తగ్గి సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ సమితి సభ్యుడు చలసాని వెంకట రామారావు అన్నారు. శనివారం ముసునూరులో సీపీఐ నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం పలువురు సభ్యత్వం తీసుకుని పార్టీలో చేరారు. గ్రామ అధ్యక్షుడిగా కోనేరు సురేశ్‌చంద్ర బెనర్జీ, సహాయ కార్యదర్శిగా చెంగల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆపద్బాంధవీ ఎక్కడున్నావ్?

★ మరమ్మతులకు గురైన 108 వాహనాలు ★ నాలుగు మండలాలకు ఒకటే దిక్కు

కైకలూరు, న్యూస్‌టుడే

ఆపదలో ఉన్నవారికి అత్యవసర వైద్య సహాయం అందించి ఆపద్బాంధవిగా పేరుగాంచిన 108 ప్రభుత్వ అంబులెన్సులకు సుస్తీ చేసింది. గత వైకాపా పాలకుల అశ్రద్ధ అధికార యంత్రాంగం ఉదాసీనతతో అంబులెన్సుల నిర్వహణను గాలికొదిశారు. కైకలూరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో అంబులెన్సుల సేవలను నిలిపివేసి ప్రజలకు సేవలందించాల్సిన అవసరం మాకేంటి అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.

☛ ఈనెల ఒకటో తేదీన మండవల్లి మండలం లింగాల సమీపంలో లారీ పంట బోదెలోకి దూసుకెళ్లి చోదకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తీసుకు వెళ్లేందుకు 108 వాహనాన్ని సంప్రదిస్తే కైకలూరు నియోజకవర్గంలో అంబులెన్సులు లేక 2 గంటల తరువాత బంటుమిల్లి అంబులెన్సు వచ్చి క్షతగాత్రుడిని తరలించింది.

☛ సెప్టెంబరు 24న మండవల్లి మండలం చావలిపాడు వద్ద ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడితే 108 వాహనాన్ని సంప్రదించగా గంట వరకు రాదనడంతో క్షతగాత్రుడిని ఆటోలో ఆసుపత్రికి తీసుకువెళ్లారు.

ఆచూకీ దొరకడం లేదు

కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు 4 వాహనాలు కేటాయించగా కొన్ని వాహనాల ఆచూకీ దొరకడం లేదు. ప్రధానంగా మండవల్లి అంబులెన్సును మరమ్మతుల కోసమని సుమారు ఏడాది కిందట జిల్లా ప్రధాన కేంద్రానికి తరలించారు. మరమ్మతులు చేశారో లేదో ఉన్నతాధికారులకు తెలియాలి తప్ప ఏలూరు వెళ్లిన వాహనం ఇంకా తిరిగి రాలేదు. ఇక కలిదిండి మండల అంబులెన్సు దుస్థితి దారుణమనే చెప్పాలి. ఈ వాహనంలో ఒక్క పరికరం కూడా సక్రమంగా లేదు. ఏడాదిగా ప్రధాన తలుపులు ఉడిపోతున్నాయి. రోగులను తరలించే సమయంలో ఆ తలుపులు పడకుండా లోపల స్ట్రెక్చర్‌కు తాడు కడుతున్నారు. అయిదు రోజుల ముందు మరమ్మతులకు ఏలూరు తరలించినా.. ఇంకా కలిదిండి చేరకపోవడం గమనార్హం.



అంబులెన్సు తలుపులకు తాళ్లు కట్టి క్షతగాత్రుడిని జిల్లా ఆసుపత్రికి తరలిస్తూ.. (పాత చిత్రం)

జీతాల ఊసేలేదు

అంబులెన్సు సిబ్బందికి జీతాలు చెల్లింపుల విషయంలో నిర్వహణ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. గడిచిన 3 నెలలుగా సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు. ఏదైనా పండగ వస్తే ఒక నెల వేతనం ఇస్తున్నారు. దీంతో ఇతర జిల్లాల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కుటుంబ పోషణ కోసం అవస్థలు పడుతున్నారు.

కైకలూరు అంబులెన్సే దిక్కు

ముదినేపల్లి వాహనం రోగుల తరలింపునకు అధికంగా గుడివాడ రాకపోకలు సాగిస్తోంది. ఈక్రమంలో నియోజకవర్గంలో ఏ ప్రమాదం జరిగినా కైకలూరు 108 ఒక్కటే ఏకైక దిక్కుగా మారింది. ఇక గర్భిణులు, బాలింతలు, క్షతగాత్రులు, డయాలసిస్ రోగులను కైకలూరు, ఏలూరు, మచిలీపట్నం తీసుకు వెళ్లిందా అంతే సంగతులు జిల్లాలు దాటుకుని మరో వాహనం వచ్చే లోపు అత్యవసరమైన బాధితుల ప్రాణాలు గాల్లో కలిసి పోవాల్సిందే.

ఈ విషయమై 108 వాహనాల జిల్లా మేనేజరు వెంకటేశ్‌ను సంప్రదించగా.. మండవల్లి, కలిదిండి మండలాల వాహనాలు పూర్తి మరమ్మతులకు గురయ్యాయి. దీంతో వాటిని జిల్లా కేంద్రంలో పనులు చేయిస్తున్నాం. వారం రోజుల్లో రెండు మండలాల్లో అందుబాటులోకి తీసుకొస్తాం.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ప్రత్యేక బస్సులు



ఇళ్లకు వెళ్తున్న బాలికలు

నూజివీడు పట్టణం, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు దసరా సెలవులు ఇవ్వడంతో వారు ఇళ్ల బాట పట్టారు. ఈ నేపథ్యంలో బాలికలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ విషయమై పరిపాలనాధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ.. నూజివీడు డిపో నుంచి 44 బస్సులను ఏర్పాటు చేయగా.. వాటి ద్వారా 2,500 మంది బాలికలను గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి బస్సులో కళాశాల సెక్యూరిటీ సిబ్బందిని సైతం ఏర్పాటు చేసి బాలికల తల్లిదండ్రులతో మాట్లాడి నిర్ధారించుకున్న తరువాతే గమ్యస్థానాలకు చేరుస్తున్నట్లు వివరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నూజివీడు, న్యూస్‌టుడే: నూజివీడు పట్టణ పరిధిలోని అమ్మవారితోట, ఎమ్మార్వో కాలనీ, జంక్షన్ రోడ్డు, ఆర్.ఆర్.పేట, చిన్న గాంధీ బొమ్మ కూడలి, కొనేరు పేట, పాతపేట, వెలమపేట, రైతుబజారు, ప్రభుత్వ ఆసుపత్రి, గొడుగువారి గూడెం, గాంధీనగర్, కుమ్మరిపేట, స్టేషన్ తోట, దండం గార్డెన్స్, అజరయ్యపేట ప్రాంతాల్లో విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు ఏఈ ఎ.సత్యనారాయణ తెలిపారు.

చేతి పంపునకు మరమ్మతులు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు తూర్పు వైపు ఆంజనేయస్వామి ఆలయం వద్ద తాగునీటి చేతి పంపు మరమ్మతుకు గురైంది. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైంది. దీనిపై శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకట సత్యప్రసాద్ స్పందించి చేతి పంపునకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తెచ్చారు.

ఆక్వా జోన్ వర్తింపజేయాలి

కలిదిండి, న్యూస్‌టుడే: అర్హత కలిగిన సాగుదారులకు ఆక్వా జోన్ వర్తింపజేయాలని లివింగ్ ఫర్ సొసైటీ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు జి.గోంద్రల హనుమాన్ అయ్యప్ప అధికారులను కోరారు. జిల్లా మత్స్యశాఖ అధికారికి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాట్లాడుతూ.. మండలంలోని కలిదిండి, లోడిదలంక, గోపాలపురం, సానారుద్రవరం, వెంకటాపురం, కాళ్లపాలెం తదితర గ్రామాల్లో చేపలు, రొయ్యల చెరువులు ఆక్వా జోన్‌లో లేనందున విద్యుత్తు సరఫరా అధికారులను సంప్రదిస్తే అనుమతులు ఇవ్వడం లేదన్నారు. రైతుల ఇబ్బందులను గుర్తించి విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

రేపటి నుంచి శిక్షణ తరగతులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీల పరిపాలనా విధానం, ఏపీ పీఆర్ 1994 చట్టం తదితర పది అంశాలపై సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వై.రామకృష్ణ తెలిపారు. మండలంలోని 32 పంచాయతీల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు రెండు బ్యాచ్‌లుగా రెండు రోజుల పాటు జరిగే శిక్షణలో పాల్గొని అవగాహన పొందాలని ఆయన కోరారు.

హీల్ విద్యార్థుల ప్రతిభ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఖోఖో ఛాంపియన్ షిప్‌లో హీల్ విద్యార్థులు మూడోసారి ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ బి.సాయిబాబు తెలిపారు. ఈనెల 2 నుంచి 4 వరకు అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో జరిగిన ఖోఖో బాలికల ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-17 విభాగంలో మూడో సారి విజయం సాధించారు. 9వ తరగతి విద్యార్థిని జె.కీర్తన బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ కైవసం చేసుకున్నారు. విజేతలకు కప్పును హోం మంత్రి అనిత అందజేశారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హీల్ కార్యదర్శి టి.లక్ష్మి, డైరెక్టర్ భాస్కర్, సీఈవో అజయ్‌కుమార్, హరీశ్ తదితరులు విద్యార్థులను అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులతో ప్రతినిధులు

వెలవెలబోయిన గ్రామసభ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి గ్రామ పంచాయతీలో శనివారం నిర్వహించిన గ్రామసభ అధికారులు, వార్డు సభ్యులు లేక వెలవెలబోయింది. సర్పంచి ఎం.రూఫ్నీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 12 మంది వార్డు సభ్యులకుగాను ఇద్దరు మాత్రమే హాజరు కాగా మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడం గమనార్హం. గ్రామ సభలను సక్రమంగా నిర్వహించకపోతే ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్.భాస్కరరావు ప్రశ్నించారు. 17 ఏళ్ల కిందట లబ్ధిదారులకు అందించిన ఇళ్ల పట్టాలు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పట్టాలు కేటాయించాలని ఆదేశించినా ఎందుకు ఆలస్యం అవుతోందని గృహ నిర్మాణ సంస్థ డీఈఈని ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉప సర్పంచి జొన్నలగడ్డ నాగలక్ష్మి, గ్రామస్థులు తెంటు అప్పారావు, ముళ్లపూడి సత్తిబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తూ..

పేదల సాగులోని భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

ముసునూరు, న్యూస్‌టుడే: పేదల సాగులో ఉన్న భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి వేముల బక్కయ్య డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ మహాసభ మండలాధ్యక్షుడు పామర్తి రామారావు అధ్యక్షతన శనివారం ముసునూరు మండలం గుళ్లపూడి గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.



గుళ్లపూడిలో ధర్నా చేస్తున్న నాయకులు

మంతెనకు అభినందన

కైకలూరు, న్యూస్‌టుడే: ఏపీఐఐసీ ఛైర్మన్‌గా మంతెన రామరాజు శనివారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కైకలూరు మండల తెదేపా నాయకులు కార్యక్రమంలో పాల్గొని రామరాజుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడంలో కీలకంగా వ్యవహరించి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని నాయకులు ఆకాంక్షించారు. మండల తెదేపా అధ్యక్షుడు పెన్మత్స త్రినాథరాజు, కృష్ణంరాజు, వాసురాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన అమలులో నిర్లక్ష్యం తగదు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన అమలులో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.శివకేశవరావు ఆక్షేపించారు. పథకం ప్రారంభించి ఏడాదైనా, ఇంకా అమలుపై శ్రద్ధ చూపడం లేదని శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 8న నిర్వహించే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. స్థానిక జడ్పీ అతిథి గృహం ప్రాంగణంలో కౌలు రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను శనివారం నాయకులు ఆవిష్కరించారు.

ఉరేసుకొని యువకుడి మృతి

దెందులూరు, న్యూస్‌టుడే: ఉరేసుకొని యువకుడు మృతి చెందిన సంఘటన గాలాయిగూడెంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... గ్రామానికి చెందిన దర్శనపు నాగరాజు(31) ఏలూరు మండలం మల్కాపురానికి చెందిన ఓ మహిళతో కొన్నాళ్లుగా సహజీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఆమె నాగరాజును వదిలి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెలవులు కారాదు.. ప్రమాదకరం!

పిల్లల కదలికలపై నిఘా అవసరం

చాట్రాయి, న్యూస్‌టుడే

దసరా సెలవులు రావడంతో విద్యార్థుల 'స్వేచ్ఛ'కు రెక్కలు వచ్చాయి. విద్యా సంవత్సరం మొదలయ్యాక ఎక్కువ రోజులు సెలవులతో గడిపేది 'దసరా'లోనే. నాలుగు నెలల విరామం తర్వాత ఒక్కసారిగా సెలవులు రావడంతో వారి ఆనందాలకు అవదుల్లేవు. వీరు ఎటు తిరిగినా పట్టించుకునే వారు అంతగా ఉండరు. జిల్లాలో ఎక్కడ చూసినా నీటి వనరులైన చెరువులు, కుంటల్లో పుష్కలంగా వరద నీరు చేరింది. అలుగుల వద్ద సైతం నీరుంది. ఇక చిన్నారులు సరదాగా ఈతకు వెళ్దామని వెళ్తే అక్కడ ప్రమాదం పొంచి ఉందని వారికి తెలియదు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా క్షణాల్లోనే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. వీరి కదలికలపై తల్లిదండ్రులే ఓ కన్నేసి ఉంచాలి.



చెరువులో ఈత కొడుతున్న యువకులు

☛ ఈ నెల 4న ఏలూరు పట్టణంలో తంగెళ్లమూడి వేణుగోపాల స్వామి గుడి వద్ద చెరువులో పడి పన్నెండేళ్ల బాలుడు మృతి చెందాడు.

☛ ఈ నెల 1న కైకలూరు మండలం గోపవరంలో స్నేహితులతో కలిసి ఓ యువకుడు అదే గ్రామంలోని ఓఎన్‌జీసీ రోడ్డులోని రజకుల చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో దిగిన వెంటనే నీట మునిగి మృతి చెందాడు.

నీటిని చూస్తే ఈత సరదా..

చాలా మంది పిల్లలు అమ్మానాన్నలకు తెలియకుండా ఈత కొడదామని వెళ్తుంటారు. గ్రామాలకు సమీపంలోనే ఇవి నీటితో కనిపిస్తాయి. ఈత బృందంలో కొంత మందికి ఈత వచ్చినా పక్కనే మునుగుతున్నా కాపాడే సామర్థ్యం ఉండదు. కానీ మాకు ఈత వచ్చంటూ మిగతా వారిని తీసుకు వెళతారు. తీరా చెరువులో దిగాక అక్కడ లోతు తెలియక మునిగిపోతుంటారు. నీటిని చూడటంతోనే తమకు ఈత రాదనే సంగతి మరిచి సరదాగా వెళ్తూ లోతుకు వెళ్లి ప్రాణాలు కోల్పోతారు.

ఇలా చేస్తే మేలు

● సెలవులు కాబట్టి పిల్లలతో బొమ్మలు వేయాలని, పత్రికలు, పుస్తకాలు, నీతి కథలు, సామెతలు, రంగులు వేయడం వంటి వాటిని చేయించాలి.

● పెరటి తోటల్లో మొక్కలకు నీరు పోయడం, మొక్కలను నాటించి వాటి సంరక్షణ అప్పగించడం, మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటుగా పిల్లలు ఇంటి పట్టునే ఉంటారు.

● ఇంటి, పరిసరాలను శుభ్రం చేయించడం, ఇంటి పనుల్లో భాగస్వామ్యం చేయాలి. ఇలా చేయడంతో మంచి అలవాటుగా మారి భవిష్యత్తులో తమ పనులను తామే చేసుకునేలా ప్రేరణ పొందుతారు.

మండవల్లి ఎంపీడీవోగా రామలింగేశ్వరరావు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి ఎంపీడీవోగా కె.రామలింగేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండల ఈవోపీఆర్డీగా సీహెచ్.శేఖర్ విధుల్లో చేరారు. ఈక్రమంలో ఇద్దరిని ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు.



మండవల్లి: ఎంపీడీవో, ఈవోపీఆర్డీలను సత్కరిస్తున్న సిబ్బంది

బాధ్యతల స్వీకరణ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం ఈవోపీఆర్డీగా బీఏ సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో ఇక్కడి నుంచి కాకినాడ జిల్లా కరప మండలానికి బదిలీపై వెళ్లి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మళ్లీ తిరిగి వచ్చి ముసునూరు ఈవోపీఆర్డీగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఈవోపీఆర్డీ ఎస్వీ శ్రీనివాస్ కాకినాడ జిల్లా కరప మండలానికి బదిలీపై వెళ్లారు.



సత్యనారాయణ

చాట్రాయి, న్యూస్‌టుడే: చాట్రాయి ఇవోఆర్డీగా ఐ.విజయలక్ష్మి శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె కృష్ణా జిల్లా బాపులపాడు మండల ఇవోఆర్డీగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు.



విజయలక్ష్మి



మండవల్లిలో అన్నపూర్ణదేవిగా..



అల్లూరులో..



లోకుమూడి దత్తాశ్రమంలో..



ఆటపాకలో..



నూజివీడులో..



ఆగిరిపల్లిలో..

త్రినయని.. త్రిశూలధారిణి!



ఆరుగొలనపేటలో..

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు నూజివీడు, కైకలూరు నియోజకవర్గాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. పలు ఆలయాలతో పాటు కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పందిళ్లలో అమ్మవారికి కుంకుమ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కైకలూరుకు చెందిన వడుపు వెంకటేశ్వరరావు దంపతులు లోకుమూడి దత్తాశ్రమానికి రూ.15 వేల విలువైన పంకాలు అందజేశారు. ముసునూరు రైస్ మిల్లు సెంటర్ వద్ద కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో శనివారం కళాశాల ఇన్‌ఛార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. **- న్యూస్‌టుడే, బృందం**



బలివేలో గాయత్రీదేవి

పీఎం ఇంటర్న్‌షిప్‌తో యువతకు ఉపాధి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పీఎం ఇంటర్న్ షిప్ పథకం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఒకేషనల్ సమన్వయకర్త పి.సాయిరామ్ అన్నారు. ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రిజం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.విజయకుమార్, ఒకేషనల్ శిక్షకుడు ఎల్.నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సమన్వయకర్త

కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం

నూజివీడు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శుక్రవారం రాత్రి చాట్రాయిలో జరిగింది. బంధువుల కథనం మేరకు.. చాట్రాయికి చెందిన కృష్ణకు 17 ఏళ్ల కిందట వివాహం జరిగింది. ఇటీవల కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. గమనించిన బంధువులు నూజివీడు ఏరియా ఆసుపత్రికి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. చాట్రాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జయప్రదకు నివాళి

నూజివీడు, న్యూస్‌టుడే: కమ్యూనిస్ట్ చైతన్యానికి ప్రతీక చలసాని జయప్రద అని సీపీఐ సీనియర్ నాయకుడు కె.నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ నాయకురాలు చలసాని జయప్రద వర్ధంతిని శనివారం నూజివీడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సీపీఐ నాయకురాలిగా చేసిన పోరాటాలను కొనియాడారు. నాయకులు చలసాని వెంకట రామారావు, చాట్ల పుల్లారావు, నిమ్మగడ్డ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	దేవర
సత్యనారాయణ మినీ	స్వాగ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	దేవర
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	సత్యం సుందరం
ద్వారక సినిమాస్ స్క్రీన్3	దక్షిణ
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	దేవర
కైకలూరు	
విజయలక్ష్మి జీ3 సినిమాస్	దేవర
మాగంటి సినిమాస్	స్వాగ్
శ్రీవెంకటరమణ సినిమాస్	దక్షిణ
ముదినేపల్లి: పూర్ణిమ	దేవర

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

కైకలూరు, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు ఐక్యతతో పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఓ కల్యాణ మండపంలో పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు త్వరలోనే నియోజకవర్గ సమన్వయ కర్తను నియమించనున్నట్లు తెలిపారు. కష్టకాలం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలతో పదవులు ఎవరికి కేటాయించాలో చర్చించి ఆ పేర్లను అదిష్ఠానం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. పీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సంజీవరెడ్డి, నాయకులు కురేళ్ల ఇస్సాక్, ఈదా పద్మారావు, సులేమాన్, సుబ్రహ్మణ్యశర్మ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

వికటించిన శస్త్రచికిత్స

ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సకాలంలో సరైన వైద్యం చేయకపోవడంతో అనారోగ్యానికి గురైన ఓ బాధితురాలి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధితుల కథనం మేరకు... కైకలూరు మండలం దేవిచింతపాడుకు చెందిన తానేటి నాగమణి కడుపు నొప్పి బాధపడుతోంది. 2 నెలల క్రితం ఏలూరు ఎన్ఆర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. శస్త్రచికిత్స చేసి కడుపులోని కణితి తొలగించారు. 15 రోజుల కిందట ఆమె ఆరోగ్యం మరోమారు క్షీణించింది. మరో ఆసుపత్రిలో పరీక్షలు చేయించగా- క్యాన్సర్ ఉన్నట్లు చెప్పారు. కణితి తొలగింపు శస్త్రచికిత్స సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇన్‌ఫెక్షన్ సోకిందని పేర్కొనడంతో... బాధితురాలితో సహా కుటుంబ సభ్యులు, బంధువులు ఎన్ఆర్‌పేటలోని ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.